## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:234 | ఆదివారం మార్చి 22, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఇరాన్‌పై యుద్ధానికి భారత్‌ను సాయం

# కోరినట్లు కథనాలు..

## స్పందించిన కేంద్రం



పశ్చిమాసియాలో యుద్ధ తీవ్రత రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఇరాన్‌ను ఎదుర్కొనేందుకు అమెరికా.. భారత్ నుంచి సైనిక సాయం కోరినట్లు ఇటీవల సామాజిక మాధ్యమాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ స్పందిస్తూ.. ఇవి పూర్తిగా నిరాధారమైన వార్తలంటూ కొట్టిపారేసింది.పశ్చిమ భారత్ నుంచి ఇరాన్‌పై దాడులు చేసేందుకు వీలుగా మిలిటరీ స్థావరాలను వినియోగించుకుంటామని అమెరికాఅడిగినట్లు ఆ వార్తల సారాంశం. ఇందుకు సంబంధించి కొన్ని ఆంగ్ల మీడియాల్లోనూ కథనాలు రావడంతో విదేశాంగ శాఖ తమ ఫ్యాక్ట్‌చెక్‌లో స్పందించింది. "ఇలాంటి అసత్య వార్తలను నమ్మవద్దు. నిరాధారమైన, కల్పిత విషయాలపై జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కోరుతున్నాం" అంటూ పోస్ట్ చేసింది.

పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ గతంలోనూ భారత్‌పై పలుమార్లు అసత్య ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. ఇటీవల ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్ దేనా-75పై అమెరికా జలాంతర్గామితో దాడి చేసి ముంచేసింది. ఆ సమయంలోనూ భారత పోర్టులను అమెరికా ఉపయోగించుకుంటోందన్న వార్తలు వచ్చాయి. వాటిని విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. అవన్నీ తప్పుడు వార్తలే అంటూ తేల్చిచెప్పింది.

2లో..

# యుద్ధం విరమించే

## ఆలోచనలో ఉన్నాం

- ఇరాన్‌పై యుద్ధంలో తుది దశకు చేరుకున్నాం
- సైనిక చర్యలను తగ్గించే విషయం పరిశీలిస్తున్నాం
- ట్రూత్ సోషల్ మీడియాలో ట్రంప్ పోస్ట్
- ఇరాన్ చమురు అమ్మకాలపై ఆంక్షలు ఎత్తివేత



యుద్ధంపై ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకత మొదలయ్యింది. ఆయిల్ , గ్యాస్ నిల్వలు తగ్గడం, రవాణ్గా ఆగిపోవడంతో ప్రపంచ దేశాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ క్రమంలో యుద్ధం ఆగాలని అంతా కోరుకుంటున్నారు. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న యుద్ధ జ్వాలలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో ఇరాన్‌తో యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌పై సైనిక చర్యను క్రమంగా తగ్గించే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అయితే, కాల్పుల విరమణకు మాత్రం తాను సిద్ధంగా లేనని పేర్కొనడం గమనార్హం. ఇరాన్‌పై సాధించిన సైనిక విజయాలను వివరిస్తూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్టు పెట్టారు. ఇరాన్‌పై మా లక్ష్యాలను చేరుకోవడానికి చాలా దగ్గరగా ఉన్నామన్నారు. మా సైనిక చర్యను ముగించే విషయంపై

ఈ సందర్భంగా ఆ దేశ క్షిపణి సామర్థ్యాలను, వైమానిక, నావికా వ్యవస్థలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆ దేశం మరోసారి అణ్వాయుధాలను తయారుచేయకుండా అమెరికా చూసుకుంటుందన్నారు. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే.. తాము తగినవిధంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఇక, అమెరికా దాని మిత్ర దేశాలకు భద్రత కల్పించిందని ట్రంప్ అన్నారు. 'ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ సహా పశ్చిమాసియాలోని మిత్ర దేశాలకు అత్యున్నత స్థాయిలో రక్షణ కల్పిస్తున్నాం' అని రాసుకొచ్చారు. ఈ సందర్భంగా హర్మూజ్ జలసంధి గురించి కూడా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. దీనిపై ఆధారపడిన దేశాలు నౌకల సురక్షిత ప్రయాణానికి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.

2లో..

## రంజాన్ వేడుకలు..

### భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు

తెలుగు రాష్ట్రాల్లోని ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ఆప్యాయంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



## ఆధ్యాత్మిక కేంద్రాలుగా టిటిడి ఆలయాలు

- తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లకుండా కఠిన చర్యలు
- కాలుష్య రహితంగా తిరుమల క్షేత్రం అభివృద్ధి
- అధికారులకు సిఎం చంద్రబాబు సూచనలు



2లో..

# తిరుమల శ్రీవారి సేవలో

# చంద్రబాబు కుటుంబం



- సందర్భం: చంద్రబాబు నాయుడు మనవడు దేవాంశ్ పుట్టినరోజు పురస్కరించుకుని ఈ కుటుంబ దర్శనం జరిగింది.
- అన్నదాన విరాళం: దేవాంశ్ పేరు మీద ఒక రోజు అన్నదాన వితరణ కోసం చంద్రబాబు కుటుంబం రూ.44 లక్షల విరాళం అందజేసింది.
- సేవలో భాగస్వామ్యం: వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు సీఎం కుటుంబ సభ్యులు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు.
- భక్తులతో మమేకం: లేపాక్షి కూడలి వద్ద భక్తులతో ముచ్చటించిన సీఎం, ఒక చిన్నారిని ఎత్తుకుని ముద్దాడారు. భక్తుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.

తిరుమల: సీఎం చంద్రబాబు కుటుంబం తిరుమల శ్రీవారిని దర్శించుకుంది. మనవడు దేవాంశ్ పుట్టిన రోజు సందర్భంగా శ్రీవారి సేవలో చంద్రబాబు కుటుంబం పాల్గొంది. ఆలయ మహాద్వారం వద్ద వారికి ఈవో, అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనాలు ఇచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు చంద్రబాబు కుటుంబం స్వయంగా వడ్డించింది. దేవాంశ్ పేరుతో ఒక్క రోజు అన్నదాన వితరణకు రూ.44 లక్షల విరాళం అందించారు.

వెంగమాంబ సత్రం నుంచి పద్మావతి వసతిగృహానికి వెళ్తూ సీఎం మధ్యలో ఆగారు. లేపాక్షి కూడలిలో భక్తులతో మాట్లాడారు. ఓ చిన్నారిని ఎత్తుకుని ముద్దాడారు. భక్తుల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు.

అనంతరం తిరుమలలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. తితిదే ఆలయాలను అత్యంత ఆధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా.. ముందస్తుగా గుర్తించి వెంటనే పరిష్కారం చూపే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశించిన సమయం నుంచి.. శ్రీవారి దర్శనం పూర్తి చేసి తిరుగు ప్రయాణం అయ్యే వరకు.. వారికి అందుతున్న సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించాలన్నారు.

## ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ అయినా అమలైందా?: కేటీఆర్



2లో..

- అమలుపై విమర్శ: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలను మోసం చేసిందని, ఆరు గ్యారంటీల్లో ఇప్పటివరకు అర గ్యారంటీ కూడా అమలు కాలేదని కేటీఆర్ ఆరోపించారు.
- మాయమైన సంతకం: రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజునే 'అభయహస్తం' ఫైలుపై తొలి సంతకం చేశారని, కానీ ఇప్పుడు ఆ దస్త్రం ఎక్కడా కనిపించడం లేదని ఎద్దేవా చేశారు.

## పశు పోషకులకు

# ఊరట

- రుసుములపై సడలింపులు జారీ
- మంత్రి అచ్చన్నాయుడు వెల్లడి



2లో..

## ప్రతి 45 రోజులకు ఒక

# ఎయిర్‌పోర్ట్ :




2లో..

## ఫుడ్ సేఫ్టీలో అత్యాధునిక పరిశోధన శాల

### అక్రిడిటేషన్ వచ్చాక పూర్తిస్థాయి పరీక్షలు

### వెల్లడించిన ఏపీ మంత్రి సత్యకుమార్

కొద్దికాలం వ్యవధిలోనే తిరుమలలో ఫుడ్ సేఫ్టీ పరిశోధన శాలను ప్రారంభించామని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ పరిశోధనశాలలో అనేక పరీక్షలు చేసే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. పాలు, నెయ్యి, నూనెతో పాటు ముడి సరుకుల నాణ్యతను పరీక్షించవచ్చని చెప్పుకొచ్చారు.

2లో..



# శ్రమ ఎవరిది శిలాఫలకాలు ఎవరివి ?

- ముందుచూపుతోనే సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి ప్రణాళికలు వేశామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు.



సిద్దిపేట టౌన్: ముందుచూపుతోనే సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి ప్రణాళికలు వేశామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. వసతులన్నీ సమకూర్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమైతే.. కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపనలు చేసిందన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆయుష్ ఆస్పత్రులను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పాటు చేసిందన్నారు.

2లో..

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 21**



రంజాన్ పండుగ సందర్భంగా లక్కిరెడ్డిపల్లె మండలం దిన్నెపాడు గ్రామం దూదేకులపల్లె మైనారిటీ యువత కు వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. యువతను శ్రీకాంత్ రెడ్డి పేరుపేరునా పలకరించి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని, ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

వారితో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు దీన్నేపాటి గజేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహాయంతో పేదల ఆకలి తీరుస్తున్న అన్నప్రసాద కమిటీ

**జనసముద్రంన్యూస్, కారంపూడి, మార్చి 21;**





పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణ లో జరిగే అన్న ప్రసాద కార్యక్రమానికి ఈ వారం దాతలుగా బొగ్గారపు శ్రీనివాసరావు ధర్మపత్ని రాజ్యలక్ష్మి, కూరపాటి బ్రహ్మ రాజు ధర్మపత్ని సంధ్యారాణి, లింగాల శ్రీనివాసరావు ధర్మపత్ని లక్ష్మి, ఇల్లూరి పుల్లయ్య ధర్మపత్ని ఆదిలక్ష్మి, పెద్ద కొదమ గుండ్ల వాస్తవ్యులు గుండా వెంకటేశ్వర్లు ధర్మపత్ని హనుమాయమ్మ వీరందరూ శనివారం అన్న ప్రసాద భోజనాల కార్యక్రమానికి సహకారం అందించారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, పల్లా పద్మ, చింతల శారద, వుటుకూరి వాణి, గుండా మహేశ్వరి, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, కోట వరలక్ష్మి, సూరే ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట..!

**రంజాన్ పండుగ నాటి హామీ నెరవేర్చాను..!**

**జూలకంటి కుటుంబంతో ముస్లీంల బంధం విడదీయరానిది..!**

**రంజాన్ ప్రత్యేక ప్రార్థనలలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 21;**





కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లీం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మాచర్ల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లీం సోదర్లు ఏర్పాటు చేసిన పవిత్ర పార్థనలలో పాల్గొని, ఎమ్మెల్యే రంజాన్ సందేశాన్ని అందించారు. ముందుగా నియోజకవర్గ అభివృద్ధికి ఎటువంటి ఆటంకాలు జరగకుండా , ప్రజాక్షేమం, సంక్షేమం ముందుగా సాగాలని ముస్లీం సోదర్లతో కలిసి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన రంజాన్ సందేశాన్ని అందించారు.

### రంజాన్ పండుగ నాటి హామీలను నెరవేర్చాను..!

గత ఏడాది రంజాన్ పర్వదినం రోజు ఇదే ఈద్గాలో మత పెద్దల వినతుల మేరకు వేలాది మంది ముస్లీం సోదర్ల ముందు తాను ఇచ్చిన హామీలను నెరవేర్చానని ఎమ్మెల్యే జూలకంటి ధీమా వ్యక్తం చేశారు. అందులో ప్రధాన సమస్యగా భావిస్తున్న జనాజ వాహనాన్ని అందించానని చెప్పారు. అలానే రెహమానియా మసీదు వీధికి నూతనంగా సీసీ రోడ్డు నిర్మించామన్నారు. అంతేకాక రంజాన్ మాసం నెల రోజులు పట్టణంలో ఉన్న 14 మసీదులకు విద్యుత్ బిల్లులను పూర్తిగా తానే చెల్లించామని చెప్పారు. ఇమామ్ లకు, మౌజాన్లకు నూతన వస్త్రాలు అందించి గౌరవించామన్నారు. అలానే ఆజాద్ నగర్, వినాయకుని గుట్ట లో ముస్లింలు ఎక్కువగా నివసిస్తున్న ప్రాంతంలో "అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్" ఏర్పాటుకు టెండర్లు పిలిచి త్వరితగతిన పూర్తి చేసి, అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. రోడ్ల విస్తరణలో భాగంగా రోడ్డు మీద చిరు వ్యాపారం చేసుకునే వారికి, మెకానిక్ షాపుల వారికి మున్సిపల్ క్వారీ పక్కన మున్సిపాలిటీ వారితో సంప్రదించి, స్థలం కేటాయిస్తానని మాటిచ్చారు. అంతేకాక, నూర్ భాషా సంఘం వారు కమిటీ హాల్ కావాలని అడిగిన పిదపే వారికీ 12 సెంట్లు స్థలం కేటాయించి, నిర్మాణాలకు సహకరిస్తాన్నన్నారు. ఇవన్నీ అల్లా ఇచ్చిన శక్తితో ముస్లీంలకు తనవంతు తోడ్పాటును అందించనన్నారు.

### జూలకంటి కుటుంబంతో ముస్లీంల బంధం విడదీయరానిది.!

ముస్లీంలతో జూలకంటి కుటుంబానికి ఉన్న బంధం విడదీయరానిదని ఎమ్మెల్యే జూలకంటి ఉద్ఘాటించారు. ఎల్లప్పుడూ ముస్లింల ఔన్నత్యానికి, అభ్యున్నతికి తన కుటుంబం కట్టుబడి ఉంటుందని గుర్తు చేశారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా తెలుగుదేశం పార్టీలో ముస్లింలను 3 సార్లు మాచర్ల మున్సిపల్ ఛైర్మన్లు గా ఎంపిక చేయగా.. తన తల్లి, మాజీ శాసనసభ్యురాలు జూలకంటి దుర్గాంబ హయాంలో మొట్ట మొదటిసారి ముస్లీం ఛైర్మన్ ఎన్నికైయ్యారని తెలియజేయడానికి తాను గర్వపడుతున్నాని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రమ ఎవరిది శిలాఫలకాలు ఎవరివి

మొదటిపేజీ తరువాయి

" బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే జిల్లా జైలుకు భూసేకరణ చేశాం. జైలు నిర్మాణం పూర్తయి రెండేళ్లయింది. ఇప్పుడు వచ్చి మీరు ప్రారంభిస్తున్నారు. శ్రమ ఎవరిది.. శిలాఫలకం ఎవరిది? ఇప్పటికీ రుణమాఫీ పూర్తి కాలేదు. నర్మెట్టలోనే 350 మంది రైతులకు రుణమాఫీ అవ్వలేదు. మూడు పంటలకు రైతుబంధు ఎగ్గొట్టారు. రైతుబంధు బకాయిలు వెంటనే ఇవ్వాలని రైతుల తరఫున అడుగుతున్నా. పంటల బీమా ఇప్పటికీ చేయించలేదు. వర్షాలు, తుపానుల వల్ల నష్టపోయిన పంటలకు బీమా రాలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సిద్దిపేటకు ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా ఇవ్వలేదు" అని హరీశ్‌రావు ఆరోపించారు.

## ఫుడ్ సేఫ్టీలో అత్యాధునిక పరిశోధన శాల

మొదటిపేజీ తరువాయి

తిరుమలలో ప్రతిష్టాత్మకంగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ల్యాబ్‌ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని వ్యాఖ్యానించారు. గతంలో జరిగిన దురదృష్టకరమైన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని 2024లో ఎఫ్ఎస్ఎస్ఏఐతో ఏపీ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుందని తెలిపారు. విశాఖపట్నం, గుంటూరు, తిరుపతిలో స్టేట్ ఫుడ్ ల్యాబ్‌కి అదనంగా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ప్రస్తావించారు.

శనివారం తిరుమలలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి సత్యకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రూ.25 కోట్లతో నిర్మించిన ఈ పరిశోధన శాలలో అత్యాధునిక పరికరాలు ఉన్నాయని వెల్లడించారు. ఎన్ఏబీఎల్ అక్రిడిటేషన్ వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో ఈ పరిశోధన శాల పని చేస్తోందని వివరించారు. అప్పటి వరకు అనాలిసిస్ జరుగుతునే ఉంటుందని తెలిపారు. మూడు నెలల్లో గుంటూరు, వైజాగ్‌లో పరిశోధన శాలలను ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో వివిధ ప్రాంతాల్లో 11 స్టేట్ ఫుడ్ ల్యాబ్‌లను ఆధునికీకరించామని అన్నారు. నాణ్యతలో ఎక్కడ రాజీపడ బోమని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

## ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ అయినా అమలైందా?: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం 4 కోట్ల మందికి టోపీ పెట్టిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం రోజున 6 గ్యారంటీల దస్త్రంపై సంతకం చేశారని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అభయహస్తం దస్త్రంపై సీఎం తొలి సంతకం చేశారన్నారు. గవర్నర్ ప్రసంగంలోనూ ఆరు గ్యారంటీలపై సంతకం జరిగిందని చెప్పించారన్నారు.

" ఆరు గ్యారంటీల్లో అర గ్యారంటీ కూడా ఇప్పటివరకు అమలు కాలేదు. సీఎం సంతకం చేసిన దస్త్రం కనిపించకుండా పోయింది. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోరుతూ ప్రైవేటు మెంబర్ బిల్లు ప్రవేశపెట్టనున్నాం. వచ్చే శుక్రవారం నాడు శాసనసభలో మేం ప్రైవేటు బిల్లు పెట్టాలని నిర్ణయించాం. అందుకు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను కోరుతున్నాం. కాంగ్రెస్ హామీ ఇచ్చిన అంశమే కాబట్టి ఆ పార్టీ కూడా బిల్లుకు మద్దతు ఇవ్వాలి. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్నారు.. వెంటనే అమలు చేయాలి. పింఛను రూ.2వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామన్నారు.. వెంటనే పెంచాలి. విద్యార్థులకు విద్యాభరోసా కార్డులు ఇస్తామన్నారు.. వెంటనే ఇవ్వాలి. కౌలు రైతులకు రూ.15 వేలు ఇస్తామన్నారు.. అదీ అమలు చేయాలి. మేం పెట్టే బిల్లు పాస్ అయితే, హామీలన్నీ చట్టప్రకారంగా అమలవుతాయి" అని కేటీఆర్ పేర్కొన్నారు.

## పశు పోషకులకు ఊరట

మొదటిపేజీ తరువాయి

పశుసంవర్ధక రంగానికి ఏపీ సర్కార్ భారీ ఊరట కల్పించింది. పట్టణాల్లో పశుపోషకులకు అభివృద్ధి ఛార్జీల నుంచి మినహాయింపునిచ్చింది. భవన అనుమతుల రుసుములో సడలింపులు చేసింది. ఈ సందర్భంగా అమరావతిలోని సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం మాట్లాడారు. రాష్ట్రంలో పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేస్తూ పశుపోషకులు, చిన్నరైతులకు పెద్దఎత్తున ఊరటనిచ్చేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఏపీలోని పట్టణ స్థానిక సంస్థలు, పట్టణ అభివృద్ధి సంస్థల పరిధిలో డెయిరీ ఫారాలు, గొర్రెలు/మేకల పెంపకం కేంద్రాలు, పందుల పెంపకం యూనిట్లు, ఇతర పశుసంవర్ధక ఫారాలకు బెటర్‌మెంట్, డెవెలప్‌మెంట్ ఛార్జీలు మినహాయింపునిచ్చినట్లు మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ ఫారాలకు భవన అనుమతి/లైసెన్స్ రుసుమును గ్రామ పంచాయతీల్లో వసూలు చేసే రుసుముకు సమానంగా నిర్ణయించినట్లు తెలిపారు. నిర్ణయం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పశుపోషణపై ఆధారపడిన రైతులు, చిన్న వ్యవసాయదారులకు ఆర్థిక భారం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని మంత్రి చెప్పుకొచ్చారు. ఈ నిర్ణయంతో మరింత మందికి స్వయం ఉపాధి, సమృద్ధి లభిస్తుందని వెల్లడించారు. గత జూన్‌లో జరిగిన సీఎం కాంక్లేవ్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## ఆధ్యాత్మిక కేంద్రాలుగా టిటిడి ఆలయాలు

మొదటిపేజీ తరువాయి

తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని ఆలయాలను అత్యంత అధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టిటిడి బోర్డు సభ్యులకు సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు అత్యాధునిక సీసీ కెమెరాలు, ఫేస్ రికగ్నిషన్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తిరుమలలో ఇప్పటికే ఈ వ్యవస్థను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. తిరుమలలో భవిష్యత్తులోనూ కాలుష్యానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమలలో పర్యటించిన సీఎం.. శనివారం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బోర్డు సభ్యులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదన్నారు. ముందస్తుగానే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశించిన సమయం నుంచి శ్రీవారి దర్శనం పూర్తి చేసుకొని తిరుగుప్రయాణం అయ్యే వరకు వారికి అందుతున్న సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. మరిన్ని ఆలయాల నిర్మాణం ద్వారా భక్తి భావాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం పేర్కొన్నారు. అన్నదానం, ప్రాణదాన టస్టు సేవలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, ప్రాణదానం ట్రస్టు సేవలను విస్తరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సీఎం సూచించారు. శ్రీవారి సేవలో పాల్గొనే సేవకులకు వారి నైపుణ్యానికి తగ్గట్టుగా శిక్షణ ఇచ్చి, వారి సేవలను తితిదే పరిధిలోని అన్ని ఆలయాల్లో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తితిదేలో అమలు చేస్తున్న విధానాలు దేశంలోని ఇతర ఆలయాలకు మార్గదర్శకాలుగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## యుద్ధం విరమించే ఆలోచనలో ఉన్నాం

మొదటిపేజీ తరువాయి

అమెరికా రక్షణ కల్పించదని స్పష్టం చేశారు. ఒకవేళ తమ సాయం కోరితే.. సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇరాన్ ముప్పు తొలగిపోయిన తర్వాత ఆ అవసరం ఉండదన్నారు. ఇకపోతే యుద్ధం నేపథ్యంలో ఇంధన సరఫరాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురుపై ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఆ దేశ చమురు అమ్మకాలకు 30 రోజుల మినహాయింపు జారీ చేసింది. అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ఈ విషయాన్ని ప్రకటించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు సరఫరాను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ తాత్కాలిక చర్యతో 14 కోట్ల బ్యారెళ్ల ఇరాన్ చమురు ప్రపంచ మార్కెట్లలోకి వస్తుందన్నారు. ఇప్పటికే సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురు విక్రయించ దానికి మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయని స్పష్టంచేశారు. అమెరికా మినహాయింపులపై ఇరాన్ స్పందించింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లకు సరఫరా చేసేందుకు తమ వద్ద అదనపు ముడి చమురు లేదని టెహ్రాన్ తెలిపింది. ఈ మేరకు ఇరాన్ ఇంధన మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎక్స్‌లో పోస్టు పెట్టారు. చమురు సరఫరాపై ఆందోళనలు తగ్గించేందుకే యూఎస్ ఇలాంటి ప్రకటన చేసిందన్నారు.

## ప్రతి 45 రోజులకు ఒక ఎయిర్‌పోర్ట్ :

మొదటిపేజీ తరువాయి

విశాఖ వన్‌టౌన్ : ప్రపంచంలోనే సురక్షితమైన దేశంగా భారత్ నిలిచిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. భారత్ సుస్థిరమైన వృద్ధిని ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయని పేర్కొన్నారు. విశాఖలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. "ప్రతి 45 రోజులకు ఒక విమానాశ్రయాన్ని ప్రారంభిస్తున్నాం. ఉడాన్ స్కీమ్ ద్వారా సామాన్యుడికి విమాన ప్రయాణం అందుబాటులోకి వచ్చింది. ఎన్డీయే హయాంలో ఎయిర్‌పోర్టుల సంఖ్య 167 కు చేరింది. స్వదేశీ తయారీ విమానాలు అందుబాటులోకి వస్తే డొమెస్టిక్ సర్వీసులు మరింత విస్తృతమవుతాయి" అని పేర్కొన్నారు.

## తీవ్ర రూపం దాలుస్తోన్న ఇరాన్ యుద్ధం

**దాడులను తీవ్రతరం చేసిన ఇరాన్**

**హిందూ మహాసముద్రం పైకి బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం**

రోజురోజుకూ ఇరాన్ యుద్ధం తీవ్రరూపం దాల్చుతోంది. ఈ క్రమంలోనే హిందూ మహాసముద్రం పైకి ఇరాన్ రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఇలా ఇరాన్ తన దాడులను తీవ్రతరం చేసినట్టు తెలుస్తోంది. ఏకంగా 4 వేల కిలోమీటర్ల దూరంలోని యూఎస్, యూకేల సంయుక్త సైనిక స్థావరమే లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణుల ను ప్రయోగించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. హిందూ మహాసముద్రంలోని డియేగో గార్సియా దీవిలోగల సైనిక స్థావరంపై ఇరాన్ ఈ మిసైల్స్‌ను ప్రయోగించిందని సమాచారం. చాగోస్ ద్వీపసముదాయంలో ఇదొక భాగం. మీడియా కథనాల ప్రకారం, ఇరాన్ ప్రయోగించిన తొలి మిసైల్ మార్గమధ్యంలోనే విఫలమైంది. మరో మిసైల్‌పై ఒక అమెరికా యుద్ధ నౌక క్షిపణి విధ్వంసక రాకెట్‌ను ప్రయోగించింది. ఈ దాడిలో రెండో మిసైల్ ధ్వంసమైందా? లేదా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఈ వార్తలపై అమెరికా ఇంకా స్పందించ లేదు. ఇప్పటివరకూ ఇరాన్ మిసైల్ దాడులు పశ్చిమాసియాకే పరిమితమయ్యాయి. తాజాగా హిందూ మహాసముద్రంలోని దీవిని ఇరాన్ టా÷-గ్గ÷ట్ చేసిందన్న వార్తలు కలకలం రేపుతున్నాయి. ఇదే నిజమైతే ఐరోపా ఖండంలోని పలు యూఎస్ సైనిక స్థావరాలు ఇరాన్ దాడుల పరిధిలోకి వచ్చినట్టు అవుతుందని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. ఇటీవల శ్రీలంకకు దక్షిణాన హిందూ మహాసముద్ర జలాల్లో ఒక ఇరాన్ యుద్ధ నౌకను అమెరికా సబ్‌మెరైన్ ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. టార్పిడో ప్రయోగంతో తీవ్రంగా దెబ్బతిన్న ఇరాన్ నౌక నీట మునిగిపోయింది. ఈ ఘటనలో సుమారు 85 మంది మరణించారు. భారత్‌లో జరిగిన మిలన్-2026 నావికాదళ విన్యాసాల్లో పాల్గొన్న ఇరాన్ నౌక తిరిగి వెళుతున్న సమయంలో అమెరికా దాడి చేసింది. ఇరాన్ నావికా దళాన్ని నిర్వీర్యం చేయడం తమ ప్రాథమిక లక్ష్యాల్లో ఒకటని అమెరికా అప్పట్లో పేర్కొంది. అయితే ఈ క్షిపణులను ఎప్పుడు ప్రయోగించారన్న దానిపై స్పష్టత లేదు. డిగో గార్సియా హిందూ మహాసముద్రంలో యూఎస్-యూకేకు ఉన్న వ్యూహాత్మక సైనిక స్థావరం. హిందూ మహాసముద్రంలో 60 దీవుల సముదాయం చాగోస్. అందులో అతిపెద్దదే డిగో గార్సియా. ఆఫ్రికా, పశ్చిమాసియాలోని కార్యకలాపాల కోసం అమెరికా దీనిని ప్రధానంగా వినియోగిస్తోంది. ఇదిలాఉంటే.. హర్మూజ్ జలసంధిని తెరిపించేందుకు, ఇరాన్‌కు చెందిన ఖర్గ్ ఐలాండ్‌ను ఆక్రమించే అవకాశాలను అమెరికా పరిశీలిస్తోందని వార్తలు వస్తున్నాయి. ఆ క్రమంలోనే పశ్చిమాసియాలో మరో మూడు యుద్ధనౌకలను మోహరించేందుకు అమెరికా సిద్ధమైంది. యూఎస్ఎస్ బాక్సర్, మరో రెండు యుద్ధనౌకలు దాదాపు 2,500 మంది నౌకాదళ సిబ్బందితో పశ్చిమాసియా దిశగా వెళ్తున్నట్లు అమెరికా అధికారి ఒకరు శుక్రవారం వెల్లడించిన సంగతి తెలిసిందే. అగ్రరాజ్యానికి చెందిన యాంఫిబియస్ అసాల్ట్ షిప్ యూఎస్ఎస్ ట్రిపోలీ పశ్చిమాసియా వైపు కదులుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల వేళ..ఈ క్షిపణుల ప్రయోగం గురించి వెలుగులోకి వచ్చింది. తమవద్ద క్షిపణుల పరిధి 2000 కి.మీ. వరకు ఉంటుందని ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి వెల్లడించారు. కానీ చెప్పిన దానికంటే ఇరాన్ వద్ద ఉన్న మిస్సైళ్ల పరిధి చాలా ఎక్కువే ఉండొచ్చని తాజా ఘటన వెల్లడి చేస్తోంది.

## యుఎన్ఐ ఆఫస్ స్వాధీనం

**జర్నలిస్టులను బయటకు పంపిన పోలీసులు**

**హైకోర్టు ఆదేశాలతో కేంద్రం నిర్ణయం**

దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా వార్తా ఏజెన్సీ యుఎన్ఐ ఆఫీసును శుక్రవారం రాత్రి మూసివేశారు. పారామిలిటరీ దళాలు, ఢిల్లీ పోలీసులు సంయుక్తంగా ఆ ఆఫీసుపై దాడి చేశాయి. సుమారు 50 మంది జర్నలిస్టులను ఆ ఆఫీసు నుంచి బయటకు గెంటివేశారు. భూ వివాదం నేపథ్యంలో కోర్టు ఆదేశాల ప్రకారం రఫీ మార్గ్‌లో ఉన్న యూఎన్ఐ ఆఫీసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం లాండ్ అండ్ డెవలప్మెంట్ ఆఫీసర్లకు రక్షణ కల్పించేందుకు యూఎన్ఐ సిబ్బందిని ఖాళీ చేయించినట్లు డిప్యూటీ కమిషనర్ సచిన్ శర్మ తెలిపారు.

అయితే తమకు ఎటువంటి నోటీసు ఇవ్వలేదని యూఎన్ఐ తన ప్రకటనలో తెలిపింది. బలవంతంగా ఆఫీసును ఖాళీ చేయించినట్లు ఆ సంస్థ ఆరోపించింది. కొందరు ఉద్యోగులను ఈడ్చుకెళ్లారని యూఎన్ఐ పేర్కొన్నది. న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన భూకేటాయింపును రద్దు చేయడంతో శుక్రవారం రాత్రి పోలీసుల యూఎన్ఐ ఆఫీసును సీజ్ చేశారు. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో యూఎన్ఐ ఆఫీసును ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రభుత్వ చర్య పత్రికా స్వేచ్ఛపై దాడిగా యూఎన్ఐ పేర్కొన్నది. నాలుగు దశాబ్దాల క్రితం కేటాయించిన భూమిపై ఏజెన్సీ ఇంత వరకు నిర్మాణం చేపట్టలేదని హైకోర్టు తన తీర్పులో పేర్కొన్నది. 1979 భూ కేటాయింపు చట్టం ప్రకారం భూమి తీసుకున్న రెండేళ్లలోనే నిర్మాణాన్ని చేపట్టాలి, కానీ యూఎన్ఐ ఆ పనిచేయలేదని హైకోర్టు వెల్లడించింది.

# అత్యంత భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ లు....

•పెద్ద ఎత్తున పాల్గొన్న ముస్లిం సోదరులు.

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల కేంద్రంలోని మంచి కంటి నగర్ ఈద్గా ప్రాంగణంలో మరియు అమ్మగారిపల్లి ఈద్గాలో మండలంలోని ముస్లిం సోదరులందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ నమాజులు చేశారు. ఈ సందర్భంగా మత గురువు నాసిర్ సుభాని ప్రసంగిస్తూ... గత 1400 సంవత్సరాల క్రితం రంజాన్ మాసంలో షబేఖదర్(27)వ రోజున ఖురాన్ అవతరించిన సందర్భంగా రంజాన్ మాసానికి అత్యంత ప్రాముఖ్యత మరియు అధిక ప్రాధాన్యత ఇస్తూ ముస్లిం సోదరులు నెల రోజులపాటు కఠోరమైన ఉపవాస దీక్షను ఉదయం సహారితో ప్రారంభించి సాయంత్రం ఇఫ్తార్ వరకు కనీసం మంచినీరు త్రాగకుండా ఉమ్మి మింగకుండా ఉపవాస దీక్షను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఈ ఉపవాస దీక్ష



వలన ఆకలితో ఉన్న పేదవారి ఆకలి బాధ తెలుస్తుందని తద్వారా ఆకలితో అలమటిస్తున్న పేదవారికి ఆకలి తీర్చే విధంగా దాన, ధర్మాలు చేయటానికి దోహదపడతాయని తెలిపారు. ఇందులో భాగంగా 1,24,000 మంది ప్రవక్తలలో చివరి ప్రవక్త అయిన మహమ్మద్ ప్రవక్త సూచించిన సద్ మార్గాలలో భాగంగా...5 పూటల నమాజ్, కుర్బానీ, జకాత్,ఫిత్ర, జీవితంలో ఒక్కసారి అయినా హజ్ యాత్ర చేపట్టడం అనే వారు సూచించిన మార్గాలను ప్రతి ముస్లింలు తప్పకుండా పాటించి ఇతరులతో సోదర భావంతో మెలుగుతూ, విరివిరిగా దానధర్మాలు చేస్తూ, పరమత సహనం పాటిస్తూ, తోటి వారికి సహాయ, సహకారాలు అందిస్తూ, యావత్ ప్రజలందరూ సుఖసంతోషాలు తో జీవించాలని, ముస్లిం సోదరులకు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్ ) శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లిం సోదరులు పిల్ల పాపలతో అలింగనం చేసుకుంటూ, ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు (ఈద్ ముబారక్) తెలియజేసుకున్నారు. అదేవిధంగా జామా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఈద్గాలో పండగ ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో... జామా మసీద్ కమిటీ అధ్యక్షులు వారి కమిటీ సభ్యులు, మతగురువులు,మస్లిం మతపెద్దలు,ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలతో అడవులకు,ప్లాంటేషన్ లకు నష్టం

-టీజీ ఎఫ్ డీసీ ప్లాంటేషన్ మేనేజర్ సురేష్ కుమార్

- అటవీ దినోత్సవం సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణ పై ప్రజలకు అవగాహన,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 21,2026 :

అగ్ని ప్రమాదాలు జరగడం వల్ల అడవులకు, ప్లాంటేషన్లకు నష్టం వాటిల్లుతుందని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ(టీజీ ఎఫ్ డీసీ ) మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ అన్నారు . శనివారం



ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని టీజీ ఎఫ్ డీసీ ఆధ్వర్యంలో జైపూర్ మండలంలోని ముది గుంట, నీలగిరి ప్లాంటేషన్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా వేసవికాలంలో మానవ నిర్లక్ష్యం వల్లనే కొన్ని చోట్ల అడవుల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయని,తద్వారా చెట్లు ఎండిపోవడమే కాక ఎన్నో జీవరాసులు చనిపోతున్నాయన్నారు. అడవుల్లో బీడీలు సిగరెట్లు తాగి నిర్లక్ష్యంగా పడేయవద్దని అంతేకాక తమ స్వార్ధ ప్రయోజనాల కోసం నిప్పు పెట్టవద్దని కోరారు. అడవులు మానవాళి మనుగడకు, పర్యావరణ పరిరక్షణకు ఎన్నో రకాలుగా తోడ్పడుతున్నాయన్నారు. వీటిని కాపాడుకోవాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు. అడవులు, ప్లాంటేషన్ల ను కాపాడడానికి కృషి చేస్తున్న అటవీ శాఖ సిబ్బందికి ప్రజలు తమ వంతు సహకారం అందించి పర్యావరణాన్ని రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో టి జి ఎఫ్ డి సి సిబ్బంది రాజేష్, శంకర్, సంజీవ్ లు పాల్గొన్నారు

# అశ్వాపురంలో అక్రమ ఇటుక బట్టిలపై సోమవారం తుడుం దెబ్బ ఆందోళన.

•అధికారులకు వినతిపత్రాలు -- ప్రజలతో కలిసి నిరసనకు పిలుపు, చట్టాల ఉల్లంఘనలపై చర్యలు కోరుతూ ఉద్యమం..

•ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలెం కోటి పిలుపు..

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

ఆదివాసి హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" ఆధ్వర్యంలో అశ్వాపురం మండలంలో నడుస్తున్న అక్రమ ఇటుక బట్టిలపై సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలం కోటి తెలిపారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్, అటవీ శాఖ, సింగరేణి, పోలీస్ తదితర శాఖల అధికారులకు వినతిపత్రాలు సమర్పించనున్నట్లు వెల్లడించారు. మండలంలో కొన్ని ఇటుక బట్టిలు 5వ షెడ్యూల్ నిబంధనలు మరియు వన్ బై సెవెంటీ (1/70) చట్టాన్ని ఉల్లంఘిస్తూ నడుస్తున్నాయని ఆరోపించారు.






మర్రి మల్లారెడ్డి, కొండలరావు వంటి వ్యక్తులు అక్రమంగా ఇటుక బట్టిలను నిర్వహిస్తున్నారని, వీటి వల్ల అడవులు నాశనం అవుతున్నాయని, కాలుష్యం పెరుగుతోందని, ప్రభుత్వ, అటవీ మరియు ఆదివాసి భూములు ఆక్రమించబడుతున్నాయని తుడుం దెబ్బ ఆందోళన వ్యక్తం చేసింది.శ్రీఈ ప్రాంతంలో ఇటుక బట్టిలను నడుపుతున్న వారికి చట్టబద్ధ అనుమతులు ఉన్నాయా? వారి లాభాల్లో 25 శాతం స్థానిక అభివృద్ధికి కేటాయిస్తున్నారా? అని తుడుం దెబ్బ సూటిగా ప్రశ్నించింది.సోమవారం వినతిపత్రాలు సమర్పించిన అనంతరం, అక్రమంగా నడుస్తున్న ఇటుక బట్టిల వద్దకు ప్రజలతో కలిసి వెళ్లి నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. పేద ప్రజలు నిర్మించుకుంటున్న ఇళ్లకు ఉపయోగిస్తున్న ఇటుకలు కూడా అక్రమంగా తయారవుతున్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అవసరమైతే కోర్టులో ప్రైవేట్ కేసులు కూడా వేస్తామని, ఈ ఉద్యమానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని తుడుం దెబ్బ నాయకులు.రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లేం కోటి పిలుపునిచ్చారు.ఇట్లు,ఉద్యమ వందనాలతో ఆదివాసి హక్కుల పోరాట సమితి -- తుడుం దెబ్బ.

# మల్కాజిగిరిలో ఘనంగా మిధున యాదవ్ పుట్టినరోజు వేడుకలు

మల్కాజిగిరి 21 మార్చి (జనసముద్రం న్యూస్)

అక్షిత హైట్స్‌లో నిర్వహించిన మిధున యాదవ్ పుట్టినరోజు వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అక్షిత ఫ్యామిలీ సభ్యులు, స్నేహితులు, బంధుమిత్రులు పాల్గొని వేడుకను మరింత ఆనందభరితంగా మార్చారు. పాత మల్కాజిగిరి ప్రాంతంలోని మహంకాళి దేవాలయం సమీపంలో నివాసముంటున్న సాయి కిరణ్, స్వప్న దంపతుల కుమార్తె మిధున యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఈ



సందర్భంగా మిధున కేక్ కట్ చేసి అందరితో కలిసి సంబరాలు జరుపుకుంది. మహంకాళి అమ్మవారి ఆశీస్సులతో మిధున నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని తల్లిదండ్రులు సాయి కిరణ్, స్వప్న ఆకాంక్షించారు. ఈ వేడుకలో పాల్గొన్న అతిథులు, స్నేహితులు మిధునకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. కార్యక్రమం సందర్భంగా అతిథులకు విందు ఏర్పాటు చేయగా, ఇంటి వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

•శుభాకాంక్షలు తెలిపిన టీజెఏ జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:

మోటకొండూరు మండల కేంద్రంలో శనివారం రోజున స్థానిక ఈద్గాలో ( ఈద్-ఉల్-ఫితర్ )రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో



అష్టైశ్వర్యాలతో,సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ బురాన్, అఫ్జల్, జహంగీర్, ఘౌస్, ఖలీల్,అన్వర్, సుభాని,సలీం, మునీర్, కాజా,గాలిబ్ సద్దాం,యాకుబ్ పాషా, జహంగీర్, అజీమ్, జుబెర్,మొయిన్, ఖాజా,చాన్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు రంజాన్ తోఫా కిట్ల పంపిణీ చేసిన సర్పంచ్ శ్రీనివాస్

వెల్దండ,మార్చి,22(జనసముద్రం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం సారధ్యంలో ముస్లింలకు అందిస్తున్న రంజాన్ కిట్ల ను రంజాన్ సందర్భంగా శనివారం చేర్యాకర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసు మాట్లాడుతూ రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా



జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండి అలులుద్దీన్, వార్డు మెంబర్లు సామ కుమారస్వామి,కేశమోని పూజ జంగయ్య,సాబేరా బేగం, షరీఫా బి, జహీరా బేగం, హుస్సేన్, అల్లే సందీప్, గాండ్ల రమేష్, ఎండి జాంగిర్, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు

# క్షేత్రస్థాయిలో పంట నష్టం పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్

జిల్లాలోనిన్న కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వాన కారణంగా జరిగిన పంట నష్టాన్ని శనివారం వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాల్వంచ మండలం పాయకారి యానం బైలు , రాజాపురం గ్రామాల్లో మక్కజొన్న పంటను సందర్శించి నష్టం స్థాయిని అంచనా వేశారు.ప్రాథమికంగా 7 గ్రామాల్లో 190 మంది రైతులకు చెందిన సుమారు 265 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు గుర్తించినట్లు తెలిపారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారి బాబురావు తెలిపారు.





# సీసీ కెమెరాలతోనే నేరాలపై చెక్: అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి...

**గ్రామాలు--పట్టణాల్లో విస్తృతంగా సీసీ కెమెరాల ఏర్పాటు అవసరం -- ప్రజలు, వ్యాపారులు ముందుకు రావాలని పిలుపు...**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు అత్యంత కీలక సాధనమని అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో అవసరమైన స్థాయిలో సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల దర్యాప్తు ప్రక్రియలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. "దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, రహదారి ప్రమాదాలు వంటి ఘటనలను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. కేసుల విచారణలో స్పష్టమైన ఆధారాలు అందించడం ద్వారా నిందితులను త్వరగా పట్టుకోవడం సాధ్యమవుతుంది" అని సీఐ అశోక్ రెడ్డి తెలిపారు.



గ్రామాలు, పట్టణాల్లో ముఖ్యంగా చౌరస్తాలు, మార్కెట్ ప్రాంతాలు, ప్రధాన రహదారులు, విద్యాసంస్థల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. "స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వర్గాలు ముందుకు వచ్చి తమ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే భద్రత మరింత బలపడుతుంది" అని పిలుపునిచ్చారు.

సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాల్లో నేరాల శాతం గణనీయంగా తగ్గుతున్నట్లు గమనించామని, ప్రజల సహకారం ఉంటే మరింత సురక్షితంగా మార్చవచ్చని ఆయన తెలిపారు.

ప్రజలు తమ భద్రత కోసం స్వచ్ఛందంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని, పోలీసులకు సహకరించాలని సీఐ అశోక్ రెడ్డి కోరారు.

# మహిళల అభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి,

**•తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,**





జహసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 21, 2026: తెలంగాణ

రాష్ట్రంలో నీ మహిళల అభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అన్నారు. శనివారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ఒక్కొక్క కుట్టు మిషన్ 12 వేల రూపాయల విలువతో 360 మంది మైనారిటీ మహిళలకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. లబ్ధిదారులకు తగు శిక్షణ ఇప్పించి తదనంతరం పని కల్పించడం జరుగుతుందని, ప్రభుత్వం అందించిన కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని, ఇందిరా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, ఇతర అనేక వ్యాపారాలలో భాగస్వామ్యం కల్పించి అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో సి సి రహదారులు, మురుగు కాలువల నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టి ప్రజా ప్రయోజనకరమైన కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని అంగరాజుపల్లిలో 6 లక్షల రూపాయల వ్యయంతో సి సి రహదారుల నిర్మాణం, కుమ్మరికుంటలో 1 కోటి 87 లక్షల రూపాయలతో పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా మందమర్రి మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయలు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 40 కోట్ల రూపాయలు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయలతో అమృత్ పథకం కింద పనులు చేపట్టి, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 60 కిలోమీటర్ల మేర పైప్ లైన్ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నీటి సమస్య పరిష్కారం దిశగా 45 కోట్ల రూపాయల ప్రాజెక్టు మంజూరు చేసి భవిష్యత్తులో 15 సంవత్సరాల వరకు నీటి సమస్య లేకుండా కృషి చేస్తున్నామని, పర్యాటక రంగ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధి చర్యలలో భాగంగా డి ఎం ఎఫ్ టి, సి ఎస్ ఆర్ నిధులను వినియోగించి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల స్వయం ఉపాధికి ప్రోత్సహిస్తూ అవసరమైన తర్ఫీదు అందిస్తుందని తెలిపారు. కుట్టు మిషన్లు పొందిన లబ్ధిదారులకు మున్సిపల్ పరిధిలో తగు శిక్షణ అందించి పని కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అమృత్ పథకం ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్ అందించి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా చెన్నూర్ పట్టణంలోని గర్రె కాలనీ, మార్కెట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంతాలలో 3 నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఈ ట్యాంకుల ద్వారా ఇంటింటికి సుద్దమైన త్రాగునీటిని అందించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. మండలంలోని చెరువులు, కుంటలు ఇతర నీటి వనరులను అభివృద్ధి చేసి శుద్ధం చేసిన నీటిని కొరత లేకుండా అందించే దిశగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. చెరువుల సుందరీకరణలో భాగంగా వాకింగ్ ట్రాక్, చెరువుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, చెరువులను శుభ్రం చేయడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంపొందించి నీటి లభ్యత గా కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. అంతకు ముందు మందమర్రి మండల కేంద్రంలోని విద్యానగర్, సి ఈ ఆర్ క్లబ్ సమీపంలోని ఈద్గాలలో ముస్లిం సోదరులతో కలిసి రాష్ట్ర మంత్రి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు. మానవత్వం, ప్రేమతో ఉన్నప్పుడే సమాజం సుభిక్షంగా ఉంటుందని, మందమర్రిలో 50 లక్షల రూపాయల వ్యయంతో షాది ఖానా, ఈద్గా కు ప్రహరీ గోడ ఏర్పాటు పనులను త్వరలోనే ప్రారంభిస్తామని, సింగరేణి సంస్థతో మాట్లాడి ఈద్గా వద్ద కమాన ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సీనియర్ ముస్లిం సోదరుల నివాసాలకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ శాంతికి ప్రతీక అని, పవిత్ర పండుగ అందరి జీవితాలలో సంతోషం నింపాలని, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# గజగట్లపల్లి గ్రామంలో ఘనంగా వెంకటేశ్వర స్వామి మహోత్సవం

జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, మార్చి 21, మెదక్ జిల్లా:



చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వెంకటేశ్వర స్వామి కళ్యాణం కన్నుల విందుగా నిర్వహించారు. సర్పంచ్ నాగభూషణం, ఆలయ కమిటీ చైర్మన్ ఏనుగుల రాములు, కళ్యాణోత్సవం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు.

# చిన్న వెంకన్న క్షేత్రం... భక్తజన సంద్రం.





జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 21 ద్వారక తిరుమల.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు , సెలవు రోజు కావడంతో ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు రాకతో భక్తుల రద్దీ పెరిగింది. గోవింద నామాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు దాంతో క్షేత్రం భక్త జనసంద్రమైంది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం, అలివేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్ దర్శనం క్యూ లైన్లు, ప్రసాదం టికెట్ కౌంటర్లు, కళ్యాణ కట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు, నిత్య అన్నదానం , కంపార్ట్మెంట్లు భక్తులతో పోటెత్తారు. వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక క్యూలో దర్శనానికి అనుమతించారు. శ్రీవారి నిత్య కల్యాణంలో 121 జంటలు పాల్గొన్నారు. భక్తులు గోవింద నామస్మరణలతో ఆలయ పరిసరాల శోభను సంతరించుకున్నాయి. రాత్రి వరకు ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగింది. ఆలయ కార్యనిర్వాహణ అధికారి యర్రం శెట్టి భద్రాజి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైనా అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.

# ఒంటిమిట్టలో ఘనంగా రంజాన్ పర్వదినం -- ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు,

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 21:





పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా జరుపుకునే ఈద్-ఉల్-ఫితర్ పర్వదినం ఒంటిమిట్ట మండలంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శనివారం ఈద్గా వద్ద ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో చేరుకుని ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మత గురువులు రంజాన్ మాసం యొక్క పవిత్రత, ఆధ్యాత్మికత మరియు ఈద్ పండుగ యొక్క విశిష్టతను వివరించారు. రంజాన్ నెలలో ఉపవాసం ద్వారా మనసును పవిత్రం చేసుకోవడం, దైవ భక్తిని పెంపొందించుకోవడం ముఖ్యమని తెలిపారు. ఉపవాసం కేవలం ఆహార నియమం మాత్రమే కాకుండా, చెడు ఆలోచనలు, చెడు ప్రవర్తనలను దూరం చేసుకునే ఆధ్యాత్మిక సాధనగా పేర్కొన్నారు. ఒంటిమిట్టలోని మలకాటి పల్లి వద్ద ఉన్న మదరసాలో కూడా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగే మండలంలోని మండపం పల్లి, సీతాపురం, రాచపల్లి గ్రామాల్లో ముస్లింలు సమూహంగా నమాజ్ నిర్వహించి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మత గురువులు సమాజానికి కీలకమైన సందేశాన్ని అందజేశారు. పేదవారి బాధలను అర్థం చేసుకుని వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ధనిక–పేద అనే తేడా లేకుండా సమానత్వంతో, సౌభ్రాతృత్వంతో జీవించాలన్నారు. జకాత్, ఫిత్రా వంటి దానధర్మాల ద్వారా సమాజంలో సహకార భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. రంజాన్ పండుగ మనకు కేవలం ఆనందాన్ని మాత్రమే కాకుండా, దయ, కరుణ, సేవా భావం, సమానత్వం వంటి విలువలను నేర్పుతుందని మత పెద్దలు వివరించారు. ఈద్ పండుగను శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమానుల్లా, డీలర్ మస్తాన్, డాక్టర్ జిలాన్, తాజుద్దీన్, జాకీర్ హుస్సేన్, చాంద్ బాషా, అజ్మతుల్లా, ఇబ్రహీం, సత్తార్, మహమ్మద్ రఫీ, ముస్తఫా, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రయాణికుల పాట్లు.

# బస్సుల కోసం బారులు తీరిన భక్తులు.



అదుపు చేసిన పోలీస్ సిబ్బంది.



ప్రయాణికులను అదుపు చేస్తున్న సిఐ, ఎస్సై పోలీస్ సిబ్బంది.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 21 ద్వారకాతిరుమల.

ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే యాత్రికులకు బస్సు ప్రయాణం ఇబ్బంది అవుతుంది. శనివారం ఆలయానికి వేలాది మంది భక్తులు విచ్చేశారు. బస్టాండ్లో భక్తులు బస్సుల కోసం బారులు తీరారు. అయితే బస్సులు తక్కువ ఉండడంతో బస్సులో ఎక్కేందుకు పోటీ పడుతున్నారు. దీంతో కేకలతో బస్టాండు ప్రాంతం దద్దరిల్లింది. బస్టాండ్ లోని వస్తున్న బస్సులకు ఎదురు వెళ్లి ఎక్కుతుండంతో దిగేవారు నానా అవస్థలు పడ్డారు. డ్రైవర్లు, కండక్టర్లు వాదిస్తున్న వినకుండా పలువురు బస్టాండ్ బయట నిలిచి మరి బస్సు ఎక్కే ప్రయత్నం చేస్తున్నారు. ఇది చూసిన భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ , స్థానిక ఎస్సై టి .సుధీర్, సిబ్బందితో కలిసి బస్టాండ్కు చేరుకొని ప్రయాణికులను నియంత్రించి బస్సులోనికి ప్రశాంతంగా ఎక్కించారు. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు బస్టాండ్ లో ప్రయాణికుల రద్దీ కొనసాగింది. ఆర్టీసీ డిపార్ట్మెంట్ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని శని ,ఆదివారాల్లో మరికొన్ని బస్సులు పెంచాలని భక్తులు వాపోతున్నారు. కొంతమంది భక్తులు బస్సులు ఎక్కలేమంటూ ఆటోలు ఎక్కి గమ్యస్థానాలకు చేరుకున్నారు. వర్షంలో తడుస్తూ పోలీసులు చేస్తున్న డ్యూటీని చూసి ప్రయాణికులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# గల్లంతైన యువకుల మృతదేహాలు లభ్యం.

కుక్కునూరు జన సముద్రం న్యూస్ మర్చి 21



కుక్కునూరు మండలం, వేలేరు గ్రామ పరిధిలో గోదావరి నదిలో ఈతకు వెళ్లిన ఏడుగురు యువకులలో ఐదుగురు అనుకోకుండా నీటిలో మునిగిన విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా, వారి మృతదేహాలు నిన్న గుర్తించబడినవి. ఈ సంఘటన లో ఇద్దరు యువకులు చుండూరి దీపక్,కలిదిండి, గెడ్డం హర్ష వర్ధన్, విజయనగరం సురక్షితంగా బయట పడ్డారు. నిన్న గల్లంతైన ఇద్దరు యువకులు పాసం సతీష్ కుమార్, మదనపల్లి. గొనే తేజాగ్న, ఉయ్యూరు యువకుల మృతదేహాలు ఈ రోజు గుర్తించ బడినవి. ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిశోర్ యొక్క ప్రత్యేక పర్యవేక్షణ లో కుక్కునూరు పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని (ఎస్ డి ఆర్ ఎఫ్) మరియు (ఈ డి ఆర్ ఎఫ్) బృందాల మరియు డ్రోన్ కెమెరాల సహకారంతో విస్తృతం గా గాలింపు చర్యలు చేపట్టి 5 గురు యువకుల మృత దేహాలను గుర్తించి వెలికి తీశారు. ఈ సహాయక చర్యలలో పోలవరం డిఎస్పి ఎం. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కుక్కునూరు ఇన్స్పెక్టర్ శ్రీ ఎం. రమేష్ బాబు ,పోలవరం ఇన్స్పెక్టర్ బాల సురేష్ బాబు జీలుగుమిల్లి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు , వేలేరుపాడు ఎస్ఐ నవీన్ కుమార్ , కుక్కునూరు ఎస్ఐ రాజా రెడ్డి వారి యొక్క సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ వేసవి సెలవులు నేపథ్యంలో విద్యార్థులు ఉల్లాసంగా గడపవలసిన కాలాన్ని నదులు, జలాశయాలలో ఈత కొట్టేటప్పుడు అత్యంత జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లరాదని ఏలూరు జిల్లా పోలీసు శాఖ తల్లితండ్రులకు విజ్ఞప్తి చేశారు.

# సిసి, బీటీ రోడ్లు పనులు ప్రారంభం.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 21 ద్వారకాతిరుమల.



ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామం నుంచి మలసానిగుంట నుంచి జాజులుకుంట వరకు సి సి ,బి టి రోడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ నిధులను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు రూ. 4.40 కోట్లు నిధులు మంజూరు చేశారు. శనివారం రోడ్ల పనులను ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు, మలసాని కుంట గ్రామ పార్టీ నాయకులు, ప్రవీణ్, కాంట్రాక్టర్ మాసిరెడ్డి గాంధీ, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, గ్రామ పార్టీ నాయకులు ఆచంట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. గ్రామాల మధ్య రోడ్డు వేస్తున్నందుకు ఎమ్మెల్యేకి, సొసైటీ చైర్మన్కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నారా దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలు

**•జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో ప్రత్యేక పూజలు**
**•రాష్ట్ర టిడిపి మహిళా నాయకులు ముక్కా వరలక్ష్మి రెడ్డి ఆదేశాలతో**

ముక్క వారి పల్లి జనసముద్రంన్యూస్,
(ప్రతినిధి :పాణ్యం లోకేష్ బాబు)
మార్చి 21;

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనుమడు మరియు ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తనయుడు నారా దేవాన్స్ పుట్టినరోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం నందు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఉ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపా నంద రెడ్డి గారి శ్రీమతి ధర్మపత్ని సతీమణి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు ముక్కా వరలక్ష్మి రెడ్డి ఉ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి వారి ఆర్థిక సహాయముతో ప్రభుత్వ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పాణ్యం లోకేష్ బాబు ఏర్పాటు చేసిన నారా దేవాన్స్




పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేక పూజలు బారి కేక్ కటింగ్ భారీ అన్నదానం జరిపించారు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా నాయకులు ముక్కా వరలక్ష్మి రెడ్డి , రాష్ట్ర టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి వారి ఆర్థిక సహాయంతో వారి ఆదేశాలతో భారీ భారీ కేక్ కటింగ్ నిర్వహించారు. రాష్ట్ర టిడిపి మహిళా నాయకులు ముక్కా వరలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో నారా దేవాన్స్ మరి ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఎన్నెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని అత్యున్నత విద్యావంతులు గా ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు విద్యార్థిగా వారిని వరించాలని ముక్కోటి దేవతలు ఆశీస్సులు వారికి జీవితకాలమంతయు నిండుగా ఉండాలని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు పేరుపేరునా నారా దేవాన్సువారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక గొప్ప కృతజ్ఞతలు తెలుపుతూ ఆర్థిక సహాయం అందించిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఉ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి ధర్మపత్ని సతీమణి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి మహిళా నాయకులు ముక్కా వరలక్ష్మి రెడ్డి మరియు రాష్ట్ర టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపిన జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం బృందం ఈ కార్యక్రమంలో బొమ్మ వరం గ్రామపంచాయతీ ఓబులవారిపల్లి మండలం టిడిపి సీనియర్ నాయకులు ఉమ్మల రాజు సుబ్బరాజు ,ప్రత్యేకంగా పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కు ఘన నివాళులర్పించిన అమిలినేని.

**- తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి నివాళి అర్పించిన ఎమ్మెల్యేలు.**

కుందుర్పి మర్చి 21,
జన సముద్రం న్యూస్ :

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పెద్దాయనగా పిలిచే నాయకుడు, వార్డు మెంబర్ నుంచి రాష్ట్ర స్థాయి పదవి చేపట్టి తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించిన నేత మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి గారు మరణం జిల్లా పార్టీకి, కళ్యాణదుర్గం నియోజకవర్గానికి తీరని లోటని ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్ర బాబు, కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు..గత 60 రోజులుగా అనారోగ్యంతో ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న





ఉన్నం హనుమంతరాయ చౌదరి గారు ఈ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారన్నా విషయం తెలుసుకున్న రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, స్థానిక టీడీపీ నాయకులతో కలసి ఉన్నం స్వగ్రామం యర్రంపల్లి గ్రామంలో వారి నివాసంలో పెద్దాయనకు పార్టీకి చేసిన సేవలకు గుర్తుగా తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులు వారి సతీమణి లక్ష్మీదేవి, కుమారుడు మారుతి చౌదరిలను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు.

# అగ్నికి ఆహుతైన నిరుపేద ఇల్లు..!!

**•రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాన్ని అదుకున్న.. "బోలో శంకర్ సేవా సమితి".. అధ్యక్షుడు మందల నాగేంద్ర..!!**

తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ 21
జనసముద్రం న్యూస్

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు మండలం రెడ్డివారిపల్లి గ్రామనివాసులు నిరుపేదలైనటువంటి తొలికొండ వెంకటేసు,లక్ష్మీదేవి నివాసము ఉన్న ఇంట్లో దీపాము పెట్టి బయటకు వెలగా ప్రమాద సాత్తు ఇల్లు ఇంటిలోని వస్తువులు కాలిపోయాయి వారికి



4గురు చిన్నపిల్లలు కూలికిపోతే కాని పూటగడవధు విషయం తెలుసుకున్న భోళా శంకర్ సేవా సమితి అధ్యక్షుడు మండల నాగేంద్ర సంఘటన స్థలానికి వెళ్లి వారిని పరామర్శించి, వారికి ధైర్యం చెప్పిభోళా శంకర్ సేవా సమస్త ద్వార సహాయ సహకారలు ఆంధిస్తా మని తైలియా చెసి ధైర్యం చెప్పిన భోళా శంకర్ సేవా సమితి అధ్యక్షుడు మంధల నాగేంద్ర మరియు అలగే ఎవరైనా ధాతలు ఉశీటే ఆ చిన్న బిడ్డలకు ఆ తల్లీ నిండు నెలలాతో ఉన్నధి ఆనిరుపేధలకు మీకు తోచిన సహాయం చెయ్యాలని కొరుకుంటునాను. మీరు సహాయం చేయాలనుకుంటే మీరు అక్కడికి వెళ్లి అయినా సరే మా భోళా శంకర్ సేవా సమితి కి ఆంధిన్చిన సరే వారికి మేమ్ము అంధ చెస్తామ్

## లక్కిరెడ్డి పల్లిలో ఘనంగా పవిత్ర రంజాన్ పర్వదిన పండుగ వేడుకలు

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చ్ 21



అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డి పల్లి మండలం లోని ఈద్గా మైదానంలో ఉదయము 8.30 నుండి 10.00 గంటల వరకు సర్భాజి ముక్తియార్ అహమ్మద్ వారి ఆధ్వర్యంలో పవిత్ర పర్వదిన పండుగ ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మండల పరిధిలోని పెద్దపల్లి చింతకుంట వాండ్లపల్లి రెడ్డివారిపల్లి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో ప్రార్థనల్లో పాల్గొన్నారు.ప్రార్థనల అనంతరం పిల్లలు, పెద్దలు ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. ఈద్గా వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ వారి సూచనల మేరకు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమములో ఐదు మసీదుల ఇమామ్, మౌజన్లు,మసీదు కమిటీ సభ్యులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ వేడుకల్ని ఘనంగా జరిపిన రాష్ట్ర వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ కార్యదర్శి సుంకేసుల రఫీ

తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్
మార్చ్ 21 జనసముద్రం న్యూస్

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం చెన్నరాజు పోడు గ్రామపంచాయతీ నందు రాష్ట్ర వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ కార్యదర్శి సుంకేసుల రఫీ ముస్లిం సోదర, సోదరీమణులకు





రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు నెల అంతా ఉపవాసం తో,భక్తి శ్రద్ధలతో, ప్రేమ అనురాగాలతో ప్రార్థనలు చేస్తూ సమాజశాంతి కోసం ప్రార్థనలు చేస్తూ ఉండడం ఎంతో గొప్ప విషయం ఈ కార్యక్రమంలో ముస్లిం గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు ముస్లిం సోదరులు మస్తాన్ పేరయ్య ఖాదర్ బాషా హోలీ హుషాన్ తదితరులు వేడుకలో పాల్గొన్నారు

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
మార్చి 21 ద్వారక తిరుమల.

ద్వారకా తిరుమల మండలం తిమ్మాపురంలో పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా శనివారం ఈద్గా మైదానం భక్తి పరవశంతో కలకల్లాడింది.
ఉదయం నుంచి ముస్లిం సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో ఈద్గా మైదానానికి తరలివచ్చి సామూహిక నమాజును అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నమాజ్ ముగిసిన అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు హృదయపూర్వకంగా ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా సోదర భావం ప్రేమ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది ఈద్గా మైదానంలో ఏర్పాట్లు సక్రమంగా ఉండగా కార్యక్రమం ప్రశాంతంగా ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది గ్రామంలోని పెద్దలు యువకులు పిల్లలు అందరూ పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి తిమ్మాపురం ముస్లిం గ్రామ కమిటీ ప్రెసిడెంట్ షేక్ రంగావళి వైస్



ప్రెసిడెంట్ షేక్ మీరావాలి ద్వారకా తిరుమల మండల నూర్ భాషా దూదేకుల సంఘం ప్రెసిడెంట్ షేక్ ఇమామ్ ఏలూరు జిల్లా నూర్ భాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం కార్యదర్శి షేక్ బాబు కలిశా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన జూపల్లి

జనసముద్రంన్యూస్.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

అశ్వరావుపేట మద్ది రావమ్మ గుడి సెంటర్లో గల కర్నాటి నాగేశ్వరరావు గృహప్రవేశంలో పాల్గొన్న వైస్ చైర్ పర్సన్ జూపల్లి రమేష్ బాబు రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఆయన మాట్లాడుతు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సహకారంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు అనే పథకాన్ని పేద ప్రజల కోసం ప్రారంభించింది ఆ పథకం కింద ఇల్లు కట్టుకునే ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వ నుంచి 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం మన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో



అశ్వరావుపేట మండల యూత్ కాంగ్రెస్ నాయకులు జూపల్లి ప్రమోద్ 3వ వార్డ్ కౌన్సిలర్ చిన్నంశెట్టి శ్రీను, 1వ వార్డు కౌన్సిలర్ డేరంగుల ప్రసాద్, నండ్రు రమేష్, సురపనేని ఫణీ, కర్నాటి శ్రీను, పసుపులేటి శేఖర్, చిన్నంశెట్టి నాగు, పసుపులేటి ఫణీంద్ర,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో పోటెత్తిన రామభక్తులు

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,
మార్చి 22:

ఒంటిమిట్ట కోదండ రామాలయం శనివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. శ్రీరామనవమి పర్వదినం సమీపిస్తుండటంతో స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. వరుస సెలవు దినాలు కావడంతో రామాలయానికి భక్తులు పోటెత్తారు ముఖ్యంగా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కావడంతో ఎక్కువ సంఖ్యలో మహిళలు రామాలయానికి తరలివచ్చారు.కలియుగంలో రామనామ స్మరణ వల్ల ముక్తి లభిస్తుందని, శని బాధలు తొలగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. శ్రీసీతారాముల దర్శనంతో పునీతులయ్యేందుకు వస్తున్న భక్తులతో ఆలయ ప్రాంగణం అంతా రామనామ స్మరణతో మారుమోగుతోంది.



# రంజాన్ ఒక పవిత్ర మాసం - అబ్దుల్ సుబహాన్


**పేదలకు రవికలు గోధుమపిండి నగదు పంపిణీ**

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 21 :

రంజాన్ ఒక పవిత్ర మాసమని, ప్రతి ఒక్కరూ తమకున్న సంపదలో దానధర్మాలు చేయాలని నూరుల్లా ఇస్లాం ట్రస్ట్ అధినేత అబ్దుల్ సుబహాన్ అన్నారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని మలకాటపల్లి క్రాస్ వద్ద గల మదరసాయందు శనివారం పేదలకు గోధుమపిండి, రవికలు, ఆర్థిక సహాయము నిర్వహించారు. వారు మాట్లాడుతూ అల్లా యొక్క కృపతో రంజాన్ పవిత్ర మాసము గడిచిందని అన్నారు. పాపాలను హరించి పుణ్యం కల్పించే పవిత్ర మాసం రంజాన్ అన్నారు. ఊపిరి ఉన్నంతవరకు దానధర్మాలు చేస్తానన్నారు. 1,000 మంది పెద్దలకు, 400 మంది చిన్నారులకు సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమకున్న సంపదలో సహాయ సహకారాలు అందించాలని అల్లా అనుగ్రహణ పొందాలని వారు ఆకాంక్షించారు.








# ఇంపాక్ట్ ప్లేయర్‌గా రోహిత్..

ఐపీఎల్‌లో అత్యధిక టైటిళ్లు గెలిచిన జట్లలో ముంబై ఇండియన్స్ ఒకటి. ఐదు సార్లు(2013, 2015, 2017, 2019, 2020) విజేతగా నిలిచింది. 8 ఏళ్ల వ్యవధిలో 5 టైటిళ్లు అందుకున్న ముంబై.. గత ఐదు సీజన్లలో మాత్రం ఒక్కసారి కూడా ఫైనల్ చేరలేకపోయింది. గత సీజన్‌లో ప్లే ఆఫ్స్ చేరినా.. ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయింది. ఈ సారి ఎలాగైనా టైటిల్ గెలవాలనే యోచనలో ఉంది.జట్టు నిండా స్టార్ ఆటగాళ్లున్నా.. మునపటిలా ముంబై సత్తా చాటలేకపోతుంది. కానీ ఇటీవల టీమిండియా టీ20 ప్రపంచకప్ నిలబెట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన బుమ్రా, సూర్యకుమార్, హార్దిక్, తిలక్ ఫుల్‌ఫామ్‌లో ఉండటం జట్టుకు కలిసొచ్చే అంశం. అయితే అంతర్జాతీయ స్థాయిలో సక్సెస్‌ఫుల్ కెప్టెన్లుగా గుర్తింపు పొందిన రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, మిచెల్ సాంట్నర్‌లు ఉన్న జట్టును హార్దిక్ పాండ్యా ఎలా నడిపిస్తాడనేది కీలకం. ముంబైకి ఐదు టైటిళ్లు అందించిన రోహిత్ శర్మ ఈసారి కూడా ఇంపాక్ట్ ప్లేయర్‌గానే బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రోహిత్.. కేవలం వన్డేల్లో మాత్రమే ఆడుతున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్ కోసం ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాడు. రోహిత్ శర్మతో కలిసి క్వింటన్ డికాక్ ఓపెనింగ్ చేయనుండగా.. సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, విల్ జాక్స్ మిడిలార్డర్‌లో ఆడనున్నారు. హార్దిక్ పాండ్యా, నమన్ ధీర్‌లు ఫినిషర్ పాత్ర పోషించనున్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా మ్యాచ్‌ను ప్రత్యర్థి నుంచి లాగేసుకోవడంలో వీరికి అపార అనుభవం ఉంది. బ్యాటింగ్ ఆర్డర్‌లో ఒక్క డికాక్ మినహా మిగిలిన వాళ్లంతా భారత ఆటగాళ్లే కావడంతో.. విదేశీ ఆటగాళ్ల సేవలను వినియోగించుకునే విషయంలో ఫ్రాంచైజీ మంచి వెసులు బాటు ఉంది. విదేశీ కోటాలో డికాక్, రికెల్టన్, రూథర్‌ఫర్డ్, సాంట్నర్, విల్ జాక్స్, బాష్, ట్రెంట్ బౌల్డ్, ఘజన్‌ఫర్ అందుబాటులో ఉండగా.. డికాక్, జాక్స్, సాంట్నర్, బౌల్ట్ తుది జట్టులో ఉండటం ఖాయం. పరిస్థితులను బట్టి రూథర్‌ఫర్డ్, ఘజన్‌ఫర్‌ను ఆడించవచ్చు. బౌలింగ్ భారాన్ని బుమ్రా మోయనున్నాడు. దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్ నుంచి సహకారం అందితే ముంబై ఇండియన్స్‌కు తిరుగుండదు. విల్ జాక్స్, మిచెల్ సాంట్నర్‌తో పాటు మయాంక్ మార్కండే స్పిన్ బాధ్యతలు మోయనున్నారు.

ముంబై ఇండియన్స్ తుది జట్టు(అంచనా)

రోహిత్ శర్మ, క్వింటన్ డికాక్(కీపర్), సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, విల్ జాక్స్, హార్దిక్ పాండ్యా, నమన్ ధీర్/షెర్ఫెన్ రూథర్‌ఫోర్డ్, మిచెల్ సాంట్నర్, దీపక్ చాహర్/శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్, మయాంక్




## ఉప్పల్‌లో అభిషేక్ శర్మ ఊచకోత!

సీజన్ ప్రారంభానికి ముందే సిక్సర్ల వర్షం

ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందే సన్‌రైజర్స్ హైదరాబాద్ వైస్ కెప్టెన్, విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికగా శనివారం జరిగిన ఇంట్రా స్క్వాడ్ ప్రాక్టీస్ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ 42 బంతుల్లో 94 పరుగులు చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో కలిసిన అభిషేక్ శర్మ.. శనివారం సాయంత్రం నిర్వహించిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్-ఏ తరపున బరిలోకి దిగాడు. తొలి బంతి నుంచే దూకుడుగా ఆడిన అభిషేక్ శర్మ 42 బంతుల్లో 94 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అభిషేక్ శర్మతో పాటు హెన్రీచ్ క్లాసెన్(31 బంతుల్లో 49), సలిల్ అరోరా (16 బంతుల్లో 47)రాణించారు. కెప్టెన్ ఇషాన్ కిషన్ మాత్రం 15 బంతుల్లో 18 పరుగులు చేసి వెనుదిరిగాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ -ఏ టీమ్ 9 వికెట్లకు 253 పరుగుల భారీ స్కోర్ చేసింది. సన్‌రైజర్స్-బీ బౌలర్లలో జయదేవ్ ఉనాద్కత్ (5/48) ఐదు వికెట్లతో సత్తా చాటగా.. నితీష్ రెడ్డి(3/32) మూడు వికెట్లు తీసాడు. బ్రైడన్ కార్స్‌కు ఒక వికెట్ దక్కింది. సన్‌రైజర్స్ -బీ టీమ్ తరపున కూడా అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్‌లు ఓపెనర్లుగా బరిలోకి దిగారు. హర్షల్ పటేల్ బౌలింగ్‌లో ఇషాన్ కిషన్ 10 పరుగులే చేసి నితీష్ కుమార్ రెడ్డికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. రెండోసారి బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ నిరాశపర్చాడు. రెండు భారీ సిక్స్‌లు బాది ప్రఫుల్ హింగే బౌలింగ్‌లో కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. మార్చి 28న డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)తో చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. మోకాలి గాయంతో ఆరంభ మ్యాచ్‌లకు ప్యాట్ కమిన్స్ దూరమయ్యాడు. దాంతో ఇషాన్ కిషన్‌కు తాత్కలిక కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు.

# సీఎస్‌కేకు భారీ ఎదురుదెబ్బ

**ఆస్ట్రేలియా పేసర్ ఎల్లిస్ జట్టుకు దూరం**



ఈ మార్చి 28న ఐపీఎల్ 2026 ప్రారంభంకానుంది. అయితే ఐపీఎల్ 19వ సీజన్‌కు ముందు సీఎస్‌కేకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ బౌలర్ మొత్తం సీజన్‌కు దూరమయ్యాడు. ఐపీఎల్ 2026లో, రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలోని చెన్నై సూపర్ కింగ్స్ తమ ఆరో టైటిల్‌ను గెలవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఈ లక్ష్యం సీఎస్ కేకు మరింత కష్టతరం కావచ్చు. చెన్నై ఫాస్ట్ బౌలర్ నాథన్ ఎల్లిస్ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఎల్లిస్ లేకపోవడం చెన్నై సూపర్ కింగ్స్‌కు పెద్ద దెబ్బ. చెన్నై తరపున చివరి ఓవర్లలో ఎల్లిస్ బాగా బౌలింగ్ చేస్తాడు. డెత్ ఓవర్లలో బౌలింగ్ చేసిన అనుభవం కూడా ఉంది. గతంలో పంజాబ్ కింగ్స్ తరపున ఆడాడు. ఐపీఎల్ 2025 వేలంలో సీఎస్‌కే అతన్ని కొనుగోలు చేసింది. ఈ ఆస్ట్రేలియన్ బౌలర్ ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లలో ఆడటం లేదు. అతని స్థానంలో సీఎస్‌కే ఇంకా ఎవరినీ ప్రకటించలేదు. ఇక ఐపీఎల్ 2026కు ముందు సీఎస్‌కే మతిషా పతిరానాను విడుదల చేసింది. ఆ తర్వాత వేలంలో ఎల్లిస్‌ను తమ జట్టులోకి తీసుకున్నారు. సీఎస్‌కే ఫాస్ట్ బౌలింగ్‌కు నాయకత్వం వహించాల్సి ఉన్న ఎల్లిస్, గాయం కారణంగా టోర్నమెంట్ మొత్తానికి దూరమయ్యాడు. 2025లో సీఎస్కే అతడిని రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది. అతను గతంలో 2021 నుండి 2025 వరకు పంజాబ్ తరపున ఆడాడు. తన ఐపీఎల్ కెరీర్‌లో 17 మ్యాచ్‌లు ఆడి, 19 వికెట్లు పడగొట్టాడు. ఎల్లిస్ కండరాల గాయంతో బాధపడుతున్నట్లు సమాచారం. కాగా చెన్నై ఫాస్ట్ బౌలింగ్ దళాన్ని పరిశీలిస్తే, వారి విదేశీ బౌలర్లలో మాట్ హెన్రీ, జాక్ ఫౌల్క్స్ ఉన్నారు. ఇంగ్లాండ్ ఆల్-రౌండర్ జేమీ ఓవర్టన్ కూడా చెన్నై జట్టులో భాగమే. భారత పేసర్లలో ఖలీల్ అహ్మద్, అన్షుల్ కంబోజ్, ముఖేష్ చౌదరి, గుర్జప్నీత్ సింగ్ ఉన్నారు. వారి ఫాస్ట్ బౌలింగ్ దళం బలంగా కనిపిస్తున్నప్పటికీ, ఎల్లిస్ నిష్క్రమణ ఒక పెద్ద దెబ్బ.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం ,మార్చి,22,2026

## ప్రసన్నాయపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవస్థానమునకు 6.88 సెంట్లు స్థలాన్ని విరాళంగా అందించిన భూమిరెడ్డి మహానంది రెడ్డి



**జన సముద్రం న్యూస్,మార్చి 21**

రాప్తాడు మండలం, ప్రసన్నాయపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆధ్యాత్మిక సేవాభావానికి నిదర్శనంగా నిలిచే ఒక గొప్ప కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ అభివృద్ధి, దేవాలయ పరిరక్షణ పట్ల తమకున్న భక్తి, బాధ్యతను ప్రతిబింబిస్తూ ఈ సేవా కార్యక్రమం నిర్వహించబడింది.

ప్రసన్నాయపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు భూమిరెడ్డి కాటమయ్య, కీర్తిశేషులు భూమిరెడ్డి శివప్రసాద్ రెడ్డి, కీర్తిశేషులు భూమిరెడ్డి రవిశంకర్ రెడ్డి గార్ల జ్ఞాపకార్థంగా, భూమిరెడ్డి మహానంది రెడ్డి విశేష సేవాభావంతో ముందుకు వచ్చి, శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవస్థానానికి 6.88 సెంట్ల స్థలాన్ని విరాళంగా అందించారు.

ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, భక్తులు మహానంది రెడ్డి గారి సేవాభావాన్ని ప్రశంసించారు. దేవాలయ అభివృద్ధికి ఇది ఎంతో మేలు చేస్తుందని, భవిష్యత్తులో మరిన్ని ధార్మిక కార్యక్రమాలకు ఇది బాటలు వేస్తుందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా, యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

గ్రామస్థులు ఈ సందర్భంగా విరాళదాతకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన కుటుంబానికి దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

## యువతీ యువకులచే పాప పశ్చాత్తాప పాదయాత్ర



**జనసముద్రం న్యూస్,మహారాణి పేట, విశాఖపట్నం,మార్చి22**

విశాఖ నగరంలోని సుమారు 22 కతోలిక దేవాలయాలకు చెందిన వెయ్యిమంది యువతీ యువకులు రానున్న గుడ్ ఫ్రైడేని పురస్కరించుకుని మహారాణి పేట సెయింట్ ఆంథోనీ చర్చ్ నుండి జ్ఞానాపురం రక్షణగిరి పుణ్యక్షేత్రంనకు, విశాఖ ఆర్చిబిషప్ డా. ఉడుమల బాల ఆధ్వర్యంలో పాప పశ్చాత్తాప పాదయాత్ర నిర్వహించి రక్షణగిరి పుణ్యక్షేత్రంలో యువతీ యువకుల కొరకు ప్రత్యేక దివ్య ఆరాధన, వాక్యోపదేశం అందించారు.

ప్రతీ సంవత్సరం గుడ్ ఫ్రైడే ముందు నలభై రోజులు క్రీస్తు పాటులను స్మరించుకుంటూ, ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు తపస్కాలంగా కొనియాడతారని, ఈ సంవత్సరం ఫిబ్రవరి 18వ.తేదీన లెంట్(తపస్కాలం) ప్రారంభమైందని యూత్ డైరెక్టర్ ఫాదర్ శివ్వం విజయ్ భాస్కర్ తెలిపారు.

ఈ పాదయాత్రలో ఫాదర్లు విజయభాస్కర్, జొన్నాడ జాన్ ప్రకాష్, పువ్వల జీవన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం - ఎన్నారై రాఘవేందర్ గౌడ్



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మార్చ్ 21**

కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తొంట పరిషరాములు తండ్రి బచ్చన్న అనారోగ్యంతో బాధపడుతు సొంత ఇల్లు కూడా లేక వారి పరిస్థితి అయోమయంగా మారడంతో పరుశరాములు స్నేహితుడు వారికి ఒక రూమ్ ఇల్లు కట్టడానికి.ఎన్నారై లో ఉంటున్న పరశురాములు క్లాస్మెంటు వేముల రాఘవేందర్ గౌడ్ 50వేల రూపాయలను సింగం విజయ్ గౌడ్ ద్వారా పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్, డైరెక్టర్ శివ కళ్యాణ్, గొడుగు బాల్ చందర్,తాళ్ల సురేష్ గౌడ్, వార్డ్ నెంబర్లు బి మాణిక్యరావు, ఎండి యూసుఫ్, గొడుగు తిరుపతయ్య, పేరే కృష్ణయ్య, వర్గాల దేవయ్య, గొడుగు ఆదర్శ్, శివ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు,

## కల్వకుర్తి మండలం : మార్చాల గ్రామంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ MLA జైపాల్ యాదవ్





**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మార్చ్ 21**

ఇటీవల మార్చాల గ్రామంలో మరణించిన దేశం పారిజాతమ్మ , చాంద్ పాషా , తలసాని గిరిధర్ రెడ్డి గార్ల ఆకస్మిక మరణం విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈరోజు మార్చాలలో వారి కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం అని చెప్పడం జరిగింది. జైపాల్ యాదవ్ గారితో పాటు సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి , కల్వకుర్తి మండలం మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, BRS పార్టీ నాయకులు భగత్ సింగ్ , గోపాల్ , గ్రామ BRS పార్టీ అధ్యక్షుడు పుల్ల రెడ్డి, మాజీ సర్పంచ్ దేశం సునీత వెంకట్ రెడ్డి, మాజీ MPTC కడల సంతోష మల్లేష్, మాజీ ఉప సర్పంచ్ మదన్మోహన్రావు , వార్డు సభ్యులు వట్టేపు కిషోర్,డొక్కారజిత మల్లేష్, కంకల అలివేల జంగమయ్య, BRS పార్టీ నాయకులు , భాస్కర్ రెడ్డి,పాపయ్య ,వట్టేపు శ్రీను,టైలర్ సిద్ధూ, కంకల శివ తదితరులు పాల్గొన్నారు.

## నూతనగృహప్రవేశ వేడుకలో పాల్గోన్న ఎమ్మెలే కసిరెడ్డి.



**జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గుడితాండ లో నూతనంగా కవిత రవీందర్ నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే. ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మేడిగడ్డ తాండ సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్.ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్ .మాజీ సర్పంచ్ అంబర్ సింగ్.మరియు వార్డు మెంబర్లు సీతారాం .ప్రేమలత.మల్లేష్.తావుర్య నాయకులు హరిలాల్ నాయక్ దేవా.శ్రీను.హరియా తదితరులు పాల్గొన్నారు.

## నిరాశపరిచిన బడ్జెట్.. అంకెల గారడి బీఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు పోలే అశోక్



**వెల్దండ,మార్చి,22(జనసముద్రం న్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడవ పూర్తిస్థాయి బడ్జెట్ కూడా అంకెల గారడిగా ఉండి తెలంగాణ సమాజాన్ని మరోసారి నిరాశపరిచిందని వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోలే అశోక్ శనివారం మండల కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రైతు భరోసా పథకం కింద రెండు పంటలకు కలిపి 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12 వేలు ఇస్తామని తాజా బడ్జెట్లో ఆ ముచ్చట లేకుండా రైతులకు మొండి చేయి చూపిందన్నారు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులను,నిరాశపరిచిందన్నారు. అధికారంలోకి రాగానే పెన్షన్లు పెంచుతామని చివరకు నిరాశ మిగిల్చిందన్నారు. యువతకు నిరుద్యోగ భృతి విషయంలో నిరాశే, కోటి చీరలకు నిధులు, ఇందిరమ్మ జీవిత బీమా లాంటి కొత్త పథకాలు ప్రకటించినా అమలకు సంబంధించిన నిధులు బడ్జెట్లో ప్రస్తావించకపోవడం అనుమానాలకు,తావిస్తోందన్నారుమహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు రూ. 2500 రూపాయల ప్రస్తావన బడ్జెట్లో లేదని మండి పడ్డారు.

## ఎన్ఆర్ఈజీఎస్ కింద రాంపూర్ లో సిసి రోడ్లు ప్రారంభం. -మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్.







**కొల్చారం,మార్చి 21 (జన సముద్రం న్యూస్):-**

కొల్చారం మండలం రాంపూర్ గ్రామపంచాయతీకి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి ఆదేశాలతో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో మంజూరైన ఎన్ఆర్ఇజిఎస్ పథకంలో మంజూరైన 4 లక్షల తో సీసీ రోడ్డను శనివారం కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ హాజరై సీసీ రోడ్డ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్, సీనియర్ నాయకులు జంగిడి పోచయ్య, మాజీ ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, వార్డ్ మెంబర్లు మధు, నాగేందర్ , గ్రామ శాఖ అధ్యక్షులు జంగిటి నాగరాజు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రాంపూర్ గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు.

ఈ సందర్భంగా ఇంకా కూడా ఎక్కడైతే సీసీ రోడ్లు మురికి కాలువలు అవసరం ఉన్నాయో అట్టి విషయాన్నిఇన్చార్జిరాజిరెడ్డిద్వారా తెలిపి అత్యధికంగా నిధులు మంజూరుకు కృషిచేసి రాంపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపాలని నెల్లి సంగమేశ్వర్ కు సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాంపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అందరూ సమానత్వం తో మెలగాలి. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.



**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

ఆమనగల్ లయన్స్ క్లబ్ పిఆర్వో పాషా. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆమనగల్ పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి హాజరైన. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు& టాస్క్ సి ఓ ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

ఈ సందర్భంగా పాషా. ఆతిథ్యాన్ని స్వీకరించి, అనంతరం పాషా. మరియు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పవిత్ర రంజాన్ మాసం ఐక్యత,సహనం, దానధర్మాలకు ప్రతీకగా నిలుస్తుందని, అల్లాహ్ కృపతోఅందరూసుఖసంతోషాలతో,ఆయురారోగ్యాల తో ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పిఆర్వో పాషా గారితో పాటు వారి కుటుంబ సభ్యులుఅలీం, ఆదిల్,అజీమ్,ఖలీం,హాజీజ్,రబ్బానీ,నసీర్తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి నిధుల కోతపై రైతు సంఘాల ఆగ్రహం రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి - హింగే భాస్కర్



**ఎల్కతుర్తి, మార్చి 21 (జనసముద్రం)**

తెలంగాణలో సుమారు 60 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నప్పటికీ, 202627 రాష్ట్ర బడ్జెట్లో రైతులకు తగిన ప్రాధాన్యం కల్పించలేదని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ ఆరోపించారు.గత ఆర్థిక సంవత్సరం 202526లో వ్యవసాయ రంగానికి రూ. 24,439 కోట్లు కేటాయించగా, ప్రస్తుత 202627 బడ్జెట్లో అది రూ. 23,179 కోట్లకు తగ్గించబడిందని తెలిపారు. అంటే సుమారు రూ. 1,260 కోట్ల మేర కోత విధించడం రైతు సంక్షేమంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే రైతులు ఎదుర్కొంటున్న పంట బీమా సమస్యలు, రైతు భరోసా అమలు ఆలస్యం, సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కొరత వంటి అంశాలు పరిష్కారం కాని పరిస్థితిలో ఉండగా, బడ్జెట్లో నిధులు తగ్గించడం ఆందోళన కలిగిస్తోందన్నారు.తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, వ్యవసాయ రంగానికి మరింత నిధులు కేటాయించి రైతు భరోసా వంటి పథకాలను బలోపేతం చేయాలని భాస్కర్ డిమాండ్ చేశారు.బడ్జెట్పై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి, ముఖ్యంగా రైతుల్లో ఆగ్రహానికి దారితీసే అవకాశముందని ఆయన హెచ్చరించారు.

## ముస్లిం సోదరులకు హృదయపూర్వక ఈద్ ముబారక్ : పంగులూరు అంజయ్య



**జనసముద్రంన్యూస్, కారంపూడి, మార్చి 21:**

పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగాముస్లింసోదర,సోదరీమణులందరికీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య హృదయపూర్వక ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ అనేది భక్తి, నియమ నిష్ఠలు, ఆత్మపరిశుద్ధి, దాతృత్వానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన కాలం. ఉపవాస దీక్షలు, నమాజ్ ప్రార్థనలు, ఖురాన్ పఠనం ద్వారా మనిషిలో సహనం, వినయం, సేవాభావం పెంపొందుతాయి. జకాత్ ద్వారా పేదలను ఆదుకునే సంప్రదాయం మానవత్వానికి అద్దం పట్టే మహోన్నత విలువలను ప్రతిబింబిస్తుంది. నెల రోజుల పవిత్ర ఉపవాసాల అనంతరం జరుపుకునే ఈద్ పండుగ ఆనందం, ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక. ఈ శుభ సందర్భంగా అల్లాహ్ కరుణతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం కలగాలని కోరుకుంటున్నానని,ప్రతి ఇంటిలో ఆనందం నిండాలని, ప్రతి హృదయంలో ప్రేమ, పరస్పర గౌరవం పెరుగాలని ప్రార్థిస్తున్నాను అని అన్నారు.

## కారు ప్రమాదంలో వ్యక్తి మృతి







**కొల్చారం, మార్చి 21( జన సముద్రం న్యూస్):-**

కారు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండల పరిధిలోని చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన నాగం నగేష్ (32) తండ్రి దుర్గయ్య చిన్న ఘనపూర్ శివారులోని ఐఎంఎల్ డిపోలో రోజువారి కూలీ పని చేస్తుంటాడు. శనివారం తన సొంత పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై కౌడిపల్లి కి వెళ్తున్న క్రమంలో కొల్చారం వద్దకు చేరుకోగానే శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ ఎదురుగా మెదక్ – హైదరాబాద్ జాతీయ రహదారిపై మెదక్ నుండి హైదరాబాద్ వెళుతున్న బలేనో కారు వెనకాల నుండి వచ్చి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో నగేష్ అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా మృతునికి భార్య లక్ష్మినీ, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు.

## పెదకొదమగొండ్ల లో జరిగిన నారా దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలు వెంకటేశ్వరస్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు



**జనసముద్రంన్యూస్, కారంపూడి, మార్చి 21;**

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనుమడు నారా లోకేష్ తనయుడు నారా దేవాంశ్ పుట్టినరోజు సందర్భంగా పెదకొొదమగుండ్ల వెంకటేశ్వరస్వామి ఆలయంలో మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు టీడీపీ నేతలకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పంగులూరి అంజయ్య మాట్లాడుతూ.. ఆ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేవాంశ్ నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో జీవించాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోల్నెడి శ్రీనివాసరావు,మాజీ మండల అధ్యక్షుడు చప్పిడి రాము, కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జాని,గడిపూడి రామకృష్ణ, కందిమల్ల లక్ష్మయ్య,దోర్నాల బ్రహ్మ రెడ్డి, యరగుని మల్లిఖార్జున, బోల్నెడి కోటేశ్వరరావు, కొదాటి ప్రభాకర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకలు పాల్గొన్న బీబీనగర్ జర్నలిస్టులు



**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్ మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన బీబీనగర్ మండల జర్నలిస్టులు.ఈ కార్యక్రమంలో మంచాల అనిల్ కుమార్,మహేష్,బక్కన్న నర్సింహ,శివ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

## చేర్యూకార్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్



వెల్దండ,మార్చి,22(జనసముద్రం న్యూస్ )

పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం చేర్యూకార్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండి అలీలుద్దీన్ వారిని నివాసంలో కలిసి చేర్యూకార్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ,

ఈ కార్యక్రమంలో కేశమోని జంగయ్య, ఎండి అబ్బు, కాటిక బాలకృష్ణ,తదితరులు మైనార్టీ సోదరులు ఉన్నారు.

## పార్వతీపురంలో ఆయుష్ వైద్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్



జనసముద్రం.నాయక్,రాజుపాలెంమండలం:

పార్వతీపురంలో ఆరోగ్యం పైన అవగాహన సదస్సు ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు వైద్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది గర్భిణీ స్త్రీలు బాలింతలు వృద్ధులు చిన్నపిల్లలు ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహారం విహారం గురించి తెలియపరచడం జరిగింది ముఖ్యంగా ఎండాకాలంలో సాత్వితహారము సీజన్లో దొరికే పండ్లు తర్బూజా పుచ్చకాయ నిమ్మకాయ ఫలాలు తృణధాన్యాలు ఆకుకూరలు రాగి జావా సబ్జా గింజ నిమ్మకాయ రసము చెరుకు రసము మజ్జిగ ఎక్కువ తీసుకోవలెను గర్భిణీ స్త్రీలకు బాలింతలకు వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుష్ మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సుజాత ఆశా కార్యకర్త రమణమ్మ మరియదాసు పార్వతి గ్రామ పెద్దలు భక్తిని సాయి ప్రసాద్ ఆయుష్ సిబ్బంది లక్ష్మీనారాయణ కాంపౌండర్ పాల్గొన్నారు



## మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి పర్యటన వివరాలు

జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 21;

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు అనగా 22.3.2026 ఆదివారం ఉదయం 10 గంటలకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలంలోని మల్లవరం గ్రామంలో ఏర్పాటు చేస్తున్న పశువైద్యశాలను ప్రారంభిస్తారు. ఉదయం 11.30 ని.లకు మాచర్ల పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో పట్టణ ఆర్యవైశ్య, యువజన, మహిళా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొంటారని శాసనసభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

## అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి భరోసా 3 లక్షల ఎల్ఓసి మంజూరు



మల్కాజిగిరి,21 మార్చి (జనసముద్రం న్యూస్):

మల్కాజిగిరి నియోజకవర్గంలోని ఈస్ట్ ఆనంద్ బాగ్ బండ చెరువు ప్రాంతానికి చెందిన ఆర్యన్ గౌస్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. అతని ఆరోగ్య పరిస్థితిని పరిగణలోకి తీసుకుని అవసరమైన శస్త్రచికిత్స కోసం ఆర్థిక సహాయం అందించేందుకు మైనంపల్లి హనుమంతరావు , మైనంపల్లి రోహిత్ బాబు ఆధ్వర్యంలో రూ.3 లక్షల ఎల్ఓసి మంజూరు చేయడం జరిగింది.శనివారం ఎల్ఓసి పత్రాలను బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ సహాయం పట్ల కుటుంబ సభ్యులు నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బి-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మల్కాజిగిరి వర్కింగ్ ప్రెసిడెంట్ బి.కే. శీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ , మీడియా కన్వీనర్ నిరంజన్, సీనియర్ నాయకుడు కపిల్, గౌతమ్ నగర్ డివిజన్ అధ్యక్షుడు వైనాల ప్రవీణ్ కుమార్, అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలరాజు యాదవ్, ధరన్, కుట్టి శీనన్న, జాన్ భాయ్ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు భరోసా

## -శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్



కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మార్చ్ 21

కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన గొడుగు కృష్ణయ్య కు 54 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్చేతులమీదుగావారికుటుంబానికి అందించారు. వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు పెద్దవరం అని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ గొడుగు బాల్ చందర్,గొడుగు ఆదర్శ్, గొడుగు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు హృదయపూర్వక ఈద్ ముబారక్ : పంగులూరు అంజయ్య



జనసముద్రంన్యూస్, కారంపూడి, మార్చి 21;

పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య హృదయపూర్వక ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ అనేది భక్తి, నియమ నిష్ఠలు, ఆత్మపరిశుద్ధి, దాతృత్వానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన కాలం. ఉపవాస దీక్షలు, నమాజ్ ప్రార్థనలు, ఖురాన్ పఠనం ద్వారా మనిషిలో సహనం, వినయం, సేవాభావం పెంపొందుతాయి. జకాత్ ద్వారా పేదలను ఆదుకునే సంప్రదాయం మానవత్వానికి అద్దం పట్టే మహోన్నత విలువలను ప్రతిబింబిస్తుంది. నెల రోజుల పవిత్ర ఉపవాసాల అనంతరం జరుపుకునే ఈద్ పండుగ ఆనందం, ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక. ఈ శుభ సందర్భంగా అల్లాహ్ కరుణతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం కలగాలని కోరుకుంటున్నానని, ప్రతి ఇంటిలో ఆనందం నిండాలని, ప్రతి హృదయంలో ప్రేమ, పరస్పర గౌరవం పెరుగాలని ప్రార్థిస్తున్నాను అని అన్నారు.



## ఆర్పిఎల్ సీజన్ -3 టోర్నమెంట్ ప్రారంభోత్సవం

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:

బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామంలో పాలక వర్గం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాయరావుపేట ప్రీమియర్ లీగ్ సీజన్ 3 (ఆర్పీఎల్ -03) టోర్నమెంట్ ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళ్ రెడ్డి,పొట్టోల శ్యామ్‌గౌడ్,సిఐ ప్రభాకర్ రెడ్డి,ఎస్సై రమేష్.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొర్ర రమేష్,ఉపసర్పంచ్ ఎరుకల శివ గౌడ్,బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీ మన్నే బాలరాజు,రంగోళ్ళ వంశీ,రంగోళ్ళ సతీష్,రంగోళ్ళ సత్యనారాయణ,వార్డ్ సభ్యులు గంగదారి శంకరయ్య,బోర్ర గండయ్య, గండయ్య,ఎల్లయ్,సుదర్శన్ గౌడ్,పెంటేష్ గౌడ్,ఐలేష్ యాదవ్,గద్దె రాజు,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ ప్రార్ధనలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 22

ఎల్లమ్మబండ పరిధిలో పవిత్ర రంజాన్ పండుగ పర్వదిన శుభసందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తా ఖాజా నగర్ లోని ఈద్గాలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమానికి డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మరియు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ విచ్చేసి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

**ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ**

ఎల్లమ్మబండ ఈద్గా వేలమంది ముస్లిం సోదరులు ఒకేచోట ప్రార్ధనలు చేసుకోవడానికి ఎంతో అనుకూలంగా ఉందని, ఈద్గా అభివృద్ధికి మీ అందరితో పాటు ముందుండి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతిసౌభ్రాతృత్వంవెల్లివిరియాలని ఆకాంక్షించారు. సహనాన్ని, దానదయా గుణాన్ని, సోదరభావాన్ని, శాంతి సామరస్యాలను పెంపొందించే పవిత్ర పర్వదినం రంజాన్ ను ముస్లిం సోదర సోదరీమణులందరు ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ అందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు పట్వారి శశిధర్, గోపాల్, నీరుడి రాజు, గుడ్ల శ్రీనివాస్, లింగం, సుధాకర్, మోజెస్, బుల్లెట్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

ఎల్కతుర్తి మార్చి 21 (జనసముద్రం)

రంజాన్ పండుగ పురస్కరించుకుని ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసే కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మసీదు ప్రెసిడెంట్ ఎండీ యాక్ పాషా, ఎండీ రఫీ, ఎండీ సలీం, ఎండీ అన్వర్‌లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోడిశాల రాజయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్,

గౌడ సంఘం కన్వీనర్ శ్రీపతి బిక్షపతి గౌడ్, రజక సంఘం కన్వీనర్ బోనగిరి నాగరాజు, విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ కందుకూరి శ్రీనివాస్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి, యూత్ కాంగ్రెస్ 1వ వార్డు సభ్యుడు సాహు శనిగరపు తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లిం ఒంటరి మహిళకి స్వంత నిధులతో ఇల్లు నిర్మించి ఇచ్చిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

**- నా లాంటి పేదోళ్లకి పెద్ద కొడుకు అయి అండగా నిలుస్తున్న ర్యాకల శ్రీనివాస్**

**- గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన నా వంతు సహాయ సహకారాలు అందిస్తా ఆర్ ఎస్ కే ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**



జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:

భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామానికి చెందిన పేద ముస్లిం ఒంటరి మహిళ అయిన షేక్ అమీనా బి చాలా రోజులుగా ఉండడానికి ఏ విధమైన ఆవాసం లేక చాలా ఇబ్బంది పడుతుంటే ఆమె పరిస్థితి చూసి ఆమెకోసం మన గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ తమ ఆర్ ఎస్ కె ఫౌండేషన్ ద్వారా స్వంత ఖర్చులతో సామాజికవేత్త,డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటిని నిర్మించి ఇచ్చారు. నిర్మించి ఇచ్చిన ఇంటిని రంజాన్ పర్వదినం సందర్భంగా వారితో కలిసి గృహ ప్రవేశం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఎల్లవేళలా నా సహాయ సహకారాలు ఉంటాయని, గ్రామ ప్రజల శ్రేయస్సే తన ముఖ్య కార్యాచరణ అని వారు హామీ ఇచ్చారు. ఇంటి నిర్మాణం అనంతరం రంజాన్ పండుగ సందర్భంగా గృహ ప్రవేశం చేసిన అమీనా బీ ఎంతో సంతోషంగా నా పెద్ద కొడుకు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అని ఆయన కుటుంబం మొత్తం అల్లా దయతో సంతోషంగా ఉండాలని దివించారు.నా లాంటి పేదోళ్లకి పెద్ద కొడుకు అయి అండగా నిలుస్తున్న డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త డా.ర్యాకల శ్రీనివాస్,ఉపసర్పంచ్ వరిగంటికృష్ణ,వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ,మహ్మద్ గాలిబీ యాకుబ్,బొమ్మారపు రామక్రిష్ణ,బొమ్మారపు లక్ష్మి బాలరాజ్,బీట్కూరి మహేష్, ఓరుగంటి మానస నాగరాజు,స్థానిక వార్డు సభ్యులు షేక్ అహ్మద్,గ్రామ పెద్దలు,యువకులు,మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని విందులో పాల్గొన్న పట్వారి శశిధర్



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 22

ఆల్విన్ కాలనీ 124డివిజన్ లోని పలు ప్రాంతాల్లోని "సీనియర్ నాయకులు ముస్లిం సోదరుల" ఆహ్వానంమేరకు ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ వారి స్వగృహం నందు నిర్వహించిన "రంజాన్ వేడుకలో" పాల్గొని వారి అతిధ్యం స్వీకరించటం జరిగింది..

**ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ మాట్లాడుతూ**

"రంజాన్ మాసాన పవిత్రంగా ఉపవాసం ఉండి, ఖురాన్ అవతరణను స్మరించుకుంటు మరియు ఇఫ్తార్ (ఉపవాసం విరమించడం) మరియు ప్రత్యేక రాత్రి ప్రార్థనలతో (తరావీహ్) వేడుకలు జరుపుకుంటారు అని అన్నారు."పవిత్ర రంజాన్ పర్వదినాన్ని శాంతి, పరస్పర సహకారం, ఐకమత్యంతో అందరం కలిసి జరుపుకోవాలని కోరాతు వారికి మరియు వారి కుటుంబసభ్యులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు..

ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ లేబర్ సెల్ ప్రెసిడెంట్ జి.రవి నాగయ్య, నాగరాజు, కేబుల్ సాయి,బాబ్జి,శివ, మోహన్ మరియు టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు..

## ముస్లీం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట..!

**- రంజాన్ పండుగ నాటి హామీ నెరవేర్చాను..!**

**- జూలకంటి కుటుంబంతో ముస్లీంల బంధం విడదీయరానిది..!**

**- రంజాన్ ప్రత్యేక ప్రార్ధనలలో ఎమ్మెల్యే జూలకంటి**





జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 21

కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లీం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు.

రంజాన్ పర్వదినాన్ని పురష్కరించుకుని శనివారం పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లీం సోదర్లు ఏర్పాటు చేసిన పవిత్ర పార్థనలలో పాల్గొని, ఎమ్మెల్యే రంజాన్ సందేశాన్ని అందించారు. ముందుగా నియోజకవర్గ అభివృద్ధికి ఎటువంటి ఆటంకాలు జరగకుండా , ప్రజా క్షేమం, సంక్షేమం ముందుగా సాగాలని ముస్లీం సోదర్లతో కలిసి, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఆయన రంజాన్ సందేశాన్ని అందించారు.

**రంజాన్ పండుగ నాటి హామీలను నెరవేర్చాను..!**

గత ఏడాది రంజాన్ పర్వదినం రోజు ఇదే ఈద్గాలో మత పెద్దల వినతుల మేరకు వేలాది మంది ముస్లీం సోదర్ల ముందు తాను ఇచ్చిన హామీలను నెరవేర్చానని ఎమ్మెల్యే జూలకంటి ధీమా వ్యక్తం చేశారు. అందులో ప్రధాన సమస్యగా భావిస్తున్న జనాజ వాహనాన్ని అందించానని చెప్పారు. అలానే రెహమానియా మసీదు వీధికి నూతనంగా సీసీ రోడ్డు నిర్మించామన్నారు. అంతేకాక రంజాన్ మాసం నెల రోజులు పట్టణంలో ఉన్న 14 మసీదులకు విద్యుత్ బిల్లులను పూర్తిగా తానే చెల్లించామని చెప్పారు.

ఇమామ్ లకు, మౌజాన్లకు నూతన వస్త్రాలు అందించి గౌరవించామన్నారు. అలానే ఆజాద్ నగర్, వినాయకుని గుట్ట లో ముస్లింలు ఎక్కువగా నివసిస్తున్న ప్రాంతంలో "అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్" ఏర్పాటుకు టెండర్లు పిలిచి త్వరితగతిన పూర్తి చేసి, అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. రోడ్ల విస్తరణలో భాగంగా రోడ్డు మీద చిరు వ్యాపారం చేసుకునే వారికి, మెకానిక్ షాపుల వారికి మున్సిపల్ క్వారీ పక్కన మున్సిపాలిటీ వారితో సంప్రదించి, స్థలం కేటాయిస్తానని మాటిచ్చారు. అంతేకాక, నూర్ భాషా సంఘం వారు కమిటీ హాల్ కావాలని అడిగిన పిదపే వారికీ 12 సెంట్లు స్థలం కేటాయించి, నిర్మాణాలకు సహకరిస్తాన్నన్నారు. ఇవన్నీ అల్లా ఇచ్చిన శక్తితో ముస్లీంలకు తనవంతు తోడ్పాటును అందించనన్నారు.

**జూలకంటి కుటుంబంతో ముస్లీంల బంధం విడదీయరానిది.!**

ముస్లీంలతో జూలకంటి కుటుంబానికి ఉన్న బంధం విడదీయరానిదనిఎమ్మెల్యేజూలకంటి ఉద్ఘాటించారు. ఎల్లప్పుడూ ముస్లింల ఔన్నత్యానికి, అభ్యున్నతికి తన కుటుంబం కట్టుబడి ఉంటుందని గుర్తు చేశారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా తెలుగుదేశం పార్టీలో ముస్లింలను 3 సార్లు మాచర్ల మున్సిపల్ చైర్మన్లుగా ఎంపిక చేయగా..తన తల్లి, మాజీ శాసన సభ్యురాలు జూలకంటి దుర్గాంబ హయంలో మొట్టమొదటి సారి ముస్లీం చైర్మన్ ఎన్నికైయ్యారని తెలియజేయడానికి తానుగర్వపడుతున్నాని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత సామరస్యం.. మానవసేవ.. ఆధ్యాత్మికతల కలబోత రంజాన్ : చిరుమామిళ్ల మధుబాబు పూడాలిచైర్మన్

### ముస్లిం సోదర, సోదరీమణులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు : చిరుమామిళ్ల మధుబాబు



జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 21

" నెలవంక దర్శనంతో నెలరోజుల ఉపవాస దీక్షలు విరమణతో పవిత్ర రంజాన్ ను సంతోషంగా జరుపుకునే ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. నెలరోజులు పవిత్ర ఖురాన్ పఠనంలో నిమగ్నమై. నిష్టతో ఉపవాసాన్ని కొనసాగించి, ఆల్లాహ్ కరుణకు పాత్రులైన ముస్లిం సమాజం ఈ పండుగను ఆనందోత్సాహాలతోజరుపుకోవాలనిఆకాంక్షిస్తున్నాను. ఈద్ ఉల్ ఫితర్ మత సామరస్యం.. మానవసేవ.. ఆధ్యాత్మికత.. కరుణ..ప్రేమల కలబోతగా నిలవడం ముస్లింలకు గర్వకారణం." అని చిరుమామిళ్ల మధుబాబు ఒక ప్రకటనలో తెలియచేశారు.